కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 11, నవంబర్ 2026 16 పేజీలు

దీపావళి సంబరాలు కాదు.. ఇందిరమ్మ ఇళ్ల ఫైనల్ బిల్లులు ఇవ్వండి!

ఆరు నెలలైనా లబ్ధిదారులకు అందని తుది బిల్లులు

అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్న పేదల ఇబ్బందులు పట్టించుకోరా?

ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆగ్రహం



16లో



తరుముకొస్తున్న సూపర్ ఎల్‌నినో..

మానవాళిపై తీవ్ర ప్రభావం..

భయం గుప్పెట్లో ప్రజలు వరునుడి కరుణ లేదు..

జలాల జాడలేదు వట్టిపోతున్న బోర్లు...

వాడిపోతున్న పైర్లు చిన్న నీటి వనరుల పై తీవ్ర ప్రభావం

సంక్షోభం దిశగా వ్యవసాయం... పాడి పరిశ్రమ

రోజురోజుకు దుర్భరం అవుతున్న అన్నదాతల పరిస్థితి

వచ్చే ఏడాది కూడా దీని ప్రభావం ఉందంటున్న పరిశోధకులు.. వాతావరణంలో అనేక మార్పులతో అనర్థాలకు దారి తీయనుందా?



2లో

చొప్పదండి,ప్రభాతవార్త: కరోనా కంటే భయానకమైన పరిస్థితులు రాబోయే రోజుల్లో ఉన్నాయా అంటే? నిజమేనని సమాధానం వస్తుంది. ముఖ్యంగా ఇప్పటికే ఎల్ నినో ప్రభావం వల్ల వాతావరణంలో అనేక మార్పులు జరుగుతున్న పరిణామములో అల్ప వర్షపాతాలు నమోదు కావడంతో పాటు, అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ఒక్కసారిగా సంక్షోభం దిశగా అడుగులు వేస్తుండడంతో భయానకమైన వాతావరణం కొనసాగుతోంది. ముఖ్యంగా నైరుతి రుతుపవనాల వల్లనే ఎక్కువగా తెలంగాణ ప్రాంతం ఆధారపడుతుంది. నైరుతి రుతుపవనాలు సక్రమంగా కొనసాగితే అధిక వర్షాలు కురిసి చిన్న నీటి వనరులు నిండడంతో పాటు, ప్రాజెక్టుల సైతం నుండి నీటి కొరతను తీర్చే అవకాశం ఉంటుంది.



బుల్లెట్ల వర్షం కురిసిన చోటే.. క్రాకర్స్ కాల్చారు.. మిఠాయిలు పంచారు..

చత్తీస్‌ఘడ్‌లో ఎంతమార్పు..?

దండకారణ్యంలో.. ప్రధాని మోది దీపావళి వేడుకలు..

నక్సలిజాన్ని తుద ముట్టించాం..

50కోట్ల మంది ప్రజలను పేదరికం నుండి విముక్తి చేసాం..

జమ్మికుంట, హుజురాబాద్, ప్రభాతవార్త: తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారం సిద్ధించలేదు.. అణగారిన ప్రజలు ఆశించిన అభివృద్ధి వారికి లభించలేదు.. 50 సంవత్సరాల పాటు ఆ దండకారణ్యంలో పక్షుల కిలకిల రాగాలు, జంతువులు బీకర అరుపులు.. వృక్షాల ఆకుల చప్పుళ్లు.. సెలయేరుల గలగల చప్పుళ్లు.. మాత్రమే వినిపించాయి. గత సంవత్సరం దీపావళి ఆ దండకారణ్యంలో తుపాకులతో బుల్లెట్లు కురిసిన శబ్దాలే తప్ప.. ఆనాడు ప్రశాంతత లేదు.. యడాది కాలంలో చత్తీస్‌ఘడ్‌లోని బస్తర్ దండాకరణ్యంలో.. ఎంత మార్పు.. ఎంతమార్పు.. ఆదివారం దీపావళి పండుగ పర్వదినాన భారత ప్రధాని నరేంద్ర దామోదర్‌దాస్ మోది 140 కోట్ల ప్రజల పక్షాన కోబ్రా, స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలతో దీపావళి వేడుకలను ఆకాశమే హద్దుగా దండకారణ్య పరిసరాలే సాక్షిగా భద్రత బలగాలకు, మిఠాయిలు తినిపించారు.. క్రాకర్స్ కాల్చారు.. 12సంవత్స రాలుగా భద్రత బలగాలు దండకారణ్యంలో దేశ భద్రతకు ముప్పుగా వాటిల్లిన మావోయిస్టు నక్సలిజాన్ని తుద ముట్టించగా.. భారత ప్రభుత్వం 50కోట్ల మంది ప్రజలను పేదరికం నుండి విముక్తి చేసామని భారత ప్రధాని నరేంద్ర మోది తేల్చి చెప్పారు.

2లో

డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం..

అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారు. . కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్.

ఏడాదిలోగా గల్లీల్లో అంతర్గత రహదారుల నిర్మాణం పూర్తి చేస్తాం. పొన్నం ప్రభాకర్‌తో కలిసి పనులకు శ్రీకారం



2లో

ప్రభాతవార్త, కరీంనగర్, ప్రతినిధి : నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పనిచేస్తుంటే కొందరు లేనిపోని వివాదాలు సృష్టిస్తూ పనులకు అడ్డంకులు కల్పిస్తు న్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు.అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలను ప్రజలు గమనించాలని, అలాంటి వారి మాటలు, ప్రచారా లను పట్టించుకోవద్దని కోరారు. ఏడాదిలోగా కరీంనగర్ నగరంలోని ప్రతి గల్లీలో అంతర్గత రహదారుల నిర్మాణం పూర్తి చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సోమవారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి కరీంనగర్ నగరంలో పలు అభివృద్ధి పనులకు వారు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా 46వ డివిజన్ రాంనగర్‌లో రూ.1.50 కోట్లతో యూఐడీఎఫ్ నిధుల ద్వారా చేపట్టనున్న బాక్స్ టైప్ మురుగు కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

కొండగట్టు అంజన్న చందనోత్సవ భక్తులకు వరం లాంటిది

కొండగట్టు చందనోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన చొప్పదండి ఎమ్మెల్యే



16లో

తరుముకొస్తున్న సూపర్ ఎల్‌నినో

మానవాళిపై తీవ్ర ప్రభావం..

భయం గుప్పెట్లో ప్రజలు వరునుడి కరుణ లేదు..

జలాల జాడలేదు వట్టిపోతున్న బోర్లు...

వాడిపోతున్న పైర్లు చిన్న నీటి వనరుల పై తీవ్ర ప్రభావం

సంక్షోభం దిశగా వ్యవసాయం... పాడి పరిశ్రమ

రోజురోజుకు దుర్భరం అవుతున్న అన్నదాతల పరిస్థితి

వచ్చే ఏడాది కూడా దీని ప్రభావం ఉందంటున్న పరిశోధకులు

వాతావరణంలో అనేక మార్పులతో అనర్థాలకు దారి తీయనుందా?

చొప్పదండి,ప్రభాతవార్త: కరోనా కంటే భయానకమైన పరిస్థితులు రాబోయే రోజుల్లో ఉన్నాయా అంటే? నిజమేనని సమాధానం వస్తుంది. ముఖ్యంగా ఇప్పటికే ఎల్ నినో ప్రభావం వల్ల వాతావరణంలో అనేక మార్పులు జరుగుతున్న పరిణామములో అల్ప వర్షపాతాలు నమోదు కావడంతో పాటు, అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ఒక్కసారిగా సంక్షోభం దిశగా అడుగులు వేస్తుండడంతో భయానకమైన వాతావరణం కొనసాగుతోంది. ముఖ్యంగా నైరుతి రుతుపవనాల వల్లనే ఎక్కువగా తెలంగాణ ప్రాంతం ఆధారపడుతుంది. నైరుతి రుతుపవనాలు సక్రమంగా కొనసాగితే అధిక వర్షాలు కురిసి చిన్న నీటి వనరులు నిండడంతో పాటు, ప్రాజెక్టుల సైతం నుండి నీటి కొరతను తీర్చే అవకాశం ఉంటుంది. కానీ నైరుతి రుతుపవనాల వల్ల వర్షాలు సరైన సమయం లో కురియకపోవడం ఒక ఎత్తు అయితే ముగింపు దశలో కొన్ని వర్షాలు అక్కడక్కడ పడడంతో ఖరీఫ్ సీజన్లో రైతాంగం చేసిన పంటలకు నష్టం వాటిల్ల లేదు. కానీ కొన్ని పంటలు సరైన సమయంలో నీరందకపోవడంతో పంట దిగుబడి తగ్గడం, కొన్ని పంటలు పూర్తిగా నష్టపోవడం జరిగింది. ప్రస్తుతం రబీ సీజన్ ప్రారంభం అయిన నేపథ్యంలో వర్షాలు ముఖం స్టార్ట్ చేయడంతో ఇప్పటికే నైరుతి పవనాలు చిన్న నీటి వనరుకు జలకళ లేకపోవడం, మరో ప్రక్క భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ప్రస్తుతం వరి పంటలు కొన్ని ప్రాంతాల్లో నీరు అందక పంటలు ఎండిపోయాయి. ఇక రబీ సీజన్లో పంటలు వేసే పరిస్థితి కనిపించడం లేదు. కొద్దో గొప్ప నీరు ఉన్న ప్రాంతాలలో సాహసం చేసి రైతులు వేసినప్పటికీ పంట చేతికి అందే దాకా నీటి సౌకర్యం ఉండే పరిస్థితి లేదు.

చిన్న నీటి వనరులపై తీవ్ర ప్రభావం

వ్యవసాయ రంగానికి ఎక్కువగా ఉపయోగపడేది చిన్న నీటి వనరులైన చెరువులు, కుంటలు నైరుతి రుతుపవనాల వల్ల వర్షాలు పడకపోవడంతో ఈ చిన్న నీటి వనరులు పూర్తిస్థాయిలో నిండుకోలేదు. దీంతో ఇప్పటికే చిన్న నీటి వనరులు సామర్థం నిండక కొద్దో గొప్పో నీటిని కలిగి ఉన్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే చెరువులు, కుంటలు పూర్తిస్థాయిలో ఎండిపోయి బీటలు వారాయి. వరుణుడి కరుణ లేకపోవడంతో భూమిలో గంగ కానరావడం లేదు.

భూగర్భ జలాలు అడుగంటి పోవడం

గత ఏడాదితో పోల్చితే భూగర్భ జలాల మట్టం దాదాపు మూడు మీటర్లకు పైగా పడిపోయింది. గత ఏడాది సెప్టెంబర్ నాటికి 5.78 మీటర్లు ఉంటే ప్రస్తుతం 8 మీటర్ల లోతుకు పడిపోయాయి. వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో మరో ప్రక్క భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోయాయి. నేడు వ్యవసాయ రంగానికి ఎక్కువగా బోర్లనే వాడటం జరుగుతుంది. చాలా ప్రాంతాల్లో బోర్లు వట్టి పోయాయి. ఎక్కువ రైతాంగం బోర్లపై ఆధారపడి వ్యవసాయం సాగు చేస్తున్నారు. ప్రస్తుతం బోర్లు కూడా ఎండిపోవడంతో రబీ సీజన్లో పంటలు వేసే పరిస్థితి లేదు.

తక్కువ వర్షపాతం నమోదు...

సాధారణ వర్షపాతం 600 మిల్లీమీటర్ల వర్షానికి గాను కేవలం 480 మిల్లీమీటర్ల వర్షం మాత్రమే కురిసింది. సాధారణ సాగు 8 శాతం మాత్రమే సాగు చేశారు. అధిక వర్షపాతం, అధిక నీరు అవసరమైన వారి శాతం 30 శాతం తగ్గింది. ఇప్పటికే వేసిన పంటలు కాపాడుకోవడానికి రైతన్న నానా తంటాలు పడాల్సి వచ్చింది.

అధిక ఉష్ణోగ్రతలు...

ఎల్ నినో సమయంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 7 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు పెరిగే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. వాతావరణ మార్పుల వల్ల అధిక ఉష్ణోగ్రతలు ఏర్పడి అతివృష్టి, అనావృష్టి ఏర్పడే అవకాశం ఉందని, దీనివల్ల అనేక వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

జంతువులు... పాడి పరిశ్రమపై తీవ్ర ప్రభావం..

హీట్ స్ట్రెస్ వల్ల జంతువులపై తీవ్ర ప్రభావం ఏర్పడి వాటి సంతాన ఉత్పత్తి 5 నుంచి 10 శాతం వరకు తగ్గనుందని, మరో ప్రక్క పశుగ్రాసం కొరత ఏర్పడి తీవ్ర ఆహార కొరతతో పశువులు మరణించే అవకాశం ఉంటుందని, పాలు ఇచ్చే పశువులపై తీవ్ర ప్రభావం చూపి పాల కొరత ఏర్పడడం జరుగుతుందని, ఈ దుష్ప్రభావం పాడి పరిశ్రమపై ఎక్కువ చూపుతోందని పేర్కొంటున్నారు.

తాగునీటి కొరత...

చెరువులో కుంటలు ఎండిపోవడం వల్ల మనుషులకు, పశువులకు తాగునీటి కొరత ఏర్పడనుంది. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో తాగునీటి కొరత తీవ్రంగా ఉండే పరిస్థితి నేలకోన నుంది.

వాతావరణ మార్పులకు చోటు

ఎల్ నినో ప్రభావంతో వాతావరణంలో మార్పులకు అనుగుణంగా చలికాలంలో పొగ మంచు 15 రోజుల ముందే కనిపించాల్సి ఉండగా ఈ ఏడాది భిన్నమైన వాతావరణం కనిపిస్తుంది. ఈ పరిస్థితుల్లో హత్య ఏడాది మార్చి వరకు ఈ ప్రభావం ఉండవచ్చని ఇది మరింత భారం కావచ్చు అని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది.

సూపర్ ఎల్ నినోగా...

తీవ్ర వాతావరణ మార్పుల వల్ల ప్రస్తుత ఎల్ నినో కాస్త సూపర్ ఎల్ నినో గా మారి మానవాళిపై తీవ్ర ప్రభావం చూపుతుందని, క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్ నివేదిక లు హెచ్చరిస్తున్నాయి. 2026 నవంబర్ నుంచి 2027 మార్చి వరకు చాలామందిపై ప్రభావం చూపి ప్రాణ నష్టం సైతం జరిగే అవకాశాలు ఉన్నాయని హెచ్చరికలు చెబుతున్నాయి. ప్రపంచ వాతావరణ సంస్థ నివేదిక భవిష్యత్తులో ఎల్ నినో మరింత బలపడి దుష్పరిమాణాలకు దారి తీస్తుందని హెచ్చరిస్తుంది.

చత్తీస్‌ఘడ్‌లో ఎంతమార్పు.. ?

బుల్లెట్ల వర్షం కురిసిన చోటే..

క్రాకర్స్ కాల్చారు.. మిఠాయిలు పంచారు..

మొదటిపేజీ తరువాయి

ప్రతి సంవత్సరం మాదిరిగానే దేశ ప్రధాని నరేంద్రమోది ఈసారి ఒకనాటి మావోయిస్టుల కంచుకోటగా ఉన్న చత్తీస్‌ఘడ్ రాష్ట్రం దండకారణ్యంలో కోబ్రా, బస్తర్ స్పెషల్ పార్టీ బలగాలు ప్రాణాలకు తెగించి వారు పొరాడుతున్న తీరు.. పోరులో ఎందరో పోలీస్ అమరవీరులు మృతి చెందగా, బస్తర్ దండకారణ్యంలో వారి స్మృతి చిహ్నంగా ఏర్పాటు చేసిన స్థూపం వద్ద ప్రధాని మోది ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఒక్కొక్క జవాన్ భుజాలపై చేయి వేస్తూ.. వారిలో ధైర్య సాహసాలను మరింత నూరిపోసారు. దేశ భద్రతకు అహర్నిశలకు ప్రాణాలొడ్డి కాపాడుతున్న వీర జవాన్‌లకు ప్రధాని మోది పేరు పేరున దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బస్తర్‌లో భద్రత బలగాలను ఉద్దేశించి ప్రధాని మోది మాట్లాడుతూ ఈ పవిత్ర పర్వదినం పక్షాన 140 కోట్ల భారతీయుల తరుపున మీకు అందరికి నేను అండగా నిలిచాను. ఒకప్పుడు ఈ ప్రాంతంలో మావోయిస్టు ప్రాభాల్యంతో అట్టుడికిపోయిన చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బస్తర్ అంబుజ్‌ముడ్, బీజాపూర్, కాంకేర్ దండకారణ్యంలో జవానులు చూపిన అసమాన త్యాగాలు నిరంతర వారి పొరాటం వల్లే నేడు దేశంలో నక్సలిజం సమసిపోయి ముఖ్యంగా చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో అభివృద్ధికి బాటలు పడ్డాయని ప్రధాని నరేంద్ర మోది ప్రశంసించారు. భారత దేశ అంతర్గత భద్రతకు అప్పుడు ముప్పు వాటిల్లిందని, ఇప్పుడు పటిష్టంగా దేశ భద్రత ఉందని, విదేశీ శక్తుల కుట్రలు మన వద్ద ఫలించవని ప్రధాని అన్నారు. దేశంలో శాంతి భద్రతల పరిరక్షలో అంతర్గత భద్రత సిబ్బంది అంతటి బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని ప్రధాని కొనియాడారు. జవానుల సేవలు యావత్తు భారత దేశ ప్రజలు గర్విస్తున్నారని ఆయన అన్నారు. దేశం కోసం అంకిత భావంతో పనిచేస్తున్నప్పుడు శాంతి భద్రతల పరిరక్షణలో ఎన్నో ఆటుపొట్లకు ఓర్చుకుని నిలదొక్కుకున్నారని ప్రధాని అన్నారు. దేశంలో నలుమూలాల భారత ప్రభుత్వం 12సంవత్సరాల పాటు నిర్విరామంగా చేసిన సేవలకు 50కోట్ల మంది పేద ప్రజలు పేదరికం నుండి విముక్తులయ్యారన్నారు. దశాబ్దాల తరబడి " గరీబీ హఠావో " అన్న పదం నినాదాలకే పరిమితమైందని, ఇప్పుడు పేదరిక నిర్మూలనను తమ ప్రభుత్వం 12ఏళ్లలోనే కార్యచరణలో ప్రగతి సాధించిందన్నారు.

దిమాంగి నక్సల్స్‌తోనే.. అభివృద్ధికి ఆటంకం..

భారతదేశం ప్రపంచ దేశాలతో ఏ క్షణంలోనైన ఎలాంటి ముప్పు వాటిల్లిన ఎదురొడ్డి పొరడానికి సిద్ధంగా ఉందని దేశంలో మావోయిస్టు నక్సల్స్‌ను తుద ముట్టించామని ఇప్పుడు కొత్తగా దిమాంగి నక్సల్స్‌తో దేశ అంతర్గత భద్రతకు, అభివృద్ధికి ప్రమాదం పొంచి ఉందని భారత ప్రధాని నరేంద్ర మోది నొక్కి వక్కానించడం తెలుగు ఉభయ రాష్ట్రాలతో పాటు దేశం నలుమూలాల చర్చానీయంశంగా మారింది. ఇంతకి దిమాంగి నక్సల్స్ ఎవరు..? భారత దేశంలోని ప్రతిపక్ష రాజకీయ పార్టీలా..? లేక మావోయిస్టులకు ఇంతకాలం ప్రత్యేక్షంగా, పరోక్షంగా వాళ్లకు సహకరించిన వారా..? 30-40 సంవత్సరాల పాటు మావోయిస్టు ఉద్యమంలో పనిచేసి ప్రభుత్వాల పిలుపుమేరకు జనజీవన స్రవంతిలో కలిసిపోయి జీవిస్తున్న వారితో ముప్పా..? ఇంతకి ఈ దిమాంగి (ఉన్మాదం) ఎవరు..? దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్యాన్ని గౌరవించినప్పుడు.. ఇంతకి ఎవరు దిమాంగే నక్సల్స్ అని మేధావి వర్గాలు, ప్రజాసంఘాలు, రాజకీయ విశ్లేషకులు చర్చోపచర్చల్లో మునిగి తెలుతున్నారు. దేశంలో ప్రస్తుతం ఎక్కడ చూసిన నిత్యం వైట్ కాలర్ నేరాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, కేంద్ర, ఆయా రాష్ట్రాల ఇంటలిజెన్స్ నిఘా వర్గాలు ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్నాయి. రేపు రాబోయే రోజుల్లో వారిని అదుపు చేయవల్సిన అవసరం అటు కేంద్రానికి, అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలపై గురుతరమైన బాధ్యత ఉందని అన్ని వర్గాల ప్రజలు వాపోతున్నారు.

డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం..

మొదటిపేజీ తరువాయి

అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారంకరీంనగర్‌లో దీర్ఘకాలంగా ఉన్న డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. అమృత్ పథకం కింద రూ.17 కోట్లు, యూసీఎఫ్ కింద మరో రూ.80 కోట్లతో సమస్యకు పరిష్కారం చూపనున్నట్లు తెలిపారు. అమృత్ నిధులతో చేపట్టే పనులకు టెండర్ల ప్రక్రియ ప్రారంభమైన సమయంలో కొందరు వివాదాలు సృష్టిస్తూ పనులను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ పాలనలో డంపింగ్ యార్డు సమస్యను పట్టించుకోలేదని, నయాపైసా నిధులు కేటాయించలేదని విమర్శించారు.గతంలో కేంద్రం నుంచి కరీంనగర్ అభివృద్ధికి నిధులు మంజూరైనా రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయకపోవడంతో పలు పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్రం నిధులు తీసుకురావడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలని, ప్రస్తుతం నగరాభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు.అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా సహకరించాలికరీంనగర్ ప్రజలు వాస్తవాలను గుర్తించాలని, చిల్లర రాజకీయాలు చేసే వారి మాటలకు ప్రభావితం కావద్దని బండి సంజయ్ సూచించారు. గతంలో నూ లేనిపోని వివాదాలు సృష్టించి నగర ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలు జరిగాయని వ్యాఖ్యానించారు. అధికారులు టెండర్ల ప్రక్రియలో నిబంధనల ప్రకారం వ్యవహరించాలని సూచించ ారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.ఉమ్మడి జిల్లా అభివృద్ధికి సమష్టి కృషి: పొన్నంరాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నికల అనంతరం అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతిని ధులంతా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. వ్యక్తిగత రాజకీయాలకు అతీతంగా జిల్లా ప్రగతి కోసం సమష్టిగా పనిచేయాలని నిర్ణయించుకున్నామన్నారు.ఉమ్మడి జిల్లాలో 70 నుంచి 90 శాతం వరకు పూర్తయి వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. భీమదేవరపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశామని, జమ్మికుంట, హుస్నాబాద్‌లో కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు. ఎల్ఎల్బీ, ఎల్ఎల్ఎం, ఫార్మసీ, ఇంజినీరింగ్ వంటి ఉన్నత విద్యా కోర్సులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యంఅసంపూర్తిగా ఉన్న వైద్య కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేయడంతోపాటు వైద్యరంగాన్ని అభివృద్ధి చేస్తామని పొన్నం తెలిపారు. విద్య, వైద్యం, పారిశ్రామిక పార్కులు, మౌలిక సదుపాయాల కల్పనకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తున్నామన్నారు. సింగరేణి, ఎన్టీపీసీ, గోదావరి జలవనరులతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు అభివృద్ధిలో అపార అవకాశాలున్నాయని పేర్కొన్నారు.వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కాళేశ్వరం, కొత్తకొండ ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ఎలగందుల ఖిల్లాతోపాటు ఇతర పర్యాటక ప్రాంతాలు, జలవనరుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పెరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా కరీంనగర్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.పేదలకు అసంపూర్తి ఇళ్లను అందిస్తాంకరీంనగర్‌లో అసంపూర్తిగా ఉన్న రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి పేదలకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆర్థిక మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరినట్లు పొన్నం వెల్లడించారు. ప్రజలకు సంబంధించిన ఉమ్మడి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. జిల్లా అభివృద్ధికి అవసరమైన సూచనలు చేస్తూ జర్నలిస్టులు కూడా భాగస్వాములు కావాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వీలైనన్ని నిధులు తీసుకొచ్చి ఉత్తర తెలంగాణలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన జిల్లాగా ఉమ్మడి కరీంనగర్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు, స్థానిక కార్పొరేటర్ మల్లికార్జున రాజేందర్, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



అమరవీరులు కలలుగన్న సమసమాజ స్థాపన కోసం ప్రజలు పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలి

సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి బి. భాస్కర్



పెద్దపల్లి, ప్రభాతవార్త: అమరవీరులు కలలుగన్న సమసమాజ స్థాపన కోసం ప్రజలు పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి బి. భాస్కర్ పిలుపునిచ్చారు. సోమవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో కే. విశ్వనాథ్ అధ్యక్షతన నిర్వహించిన అమరవీరుల వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. అభ్యుదయ రచయితల సంఘం నాయకుడు ఏలేశ్వరం వెంకటేశం మాట్లాడుతూ తెలంగాణ, నక్సల్బరి, శ్రీకాకుళం, గోదావరి లోయ, దండకారణ్య ప్రాంతాల్లో జరిగిన పోరాటాల్లో వేలాది మంది విప్లవకారులు ప్రాణాలు అర్పించారని వివరించారు. అణగారిన ప్రజల విముక్తి కోసం వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. చంద్ర పుల్లారెడ్డి, పోట్ల రామనరసయ్య, నీలం రామచంద్రయ్య, జేసీయస్ ప్రసాద్ వంటి విప్లవ యోధులు నవంబర్ నెలలోనే అమరులయ్యారని తెలిపారు. తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి అధ్యక్షుడు ముడి అడుగుల మల్లన్న మాట్లాడుతూ చారు మజుందార్, దేవులపల్లి వెంకటేశ్వరరావు, సత్యనారాయణ సింగ్, తరిమెల నాగిరెడ్డి, కొల్లా వెంకయ్య, మాదాల నారాయణస్వామి, పైలా వాసుదేవరావు, కొండపల్లి సీతారామయ్య, నంబాల కేశవరావు, మల్లేజుల కోటేశ్వరరావు తదితరులు భారత విప్లవోద్యమంలో కీలకంగా పనిచేసి అమరులయ్యారని పేర్కొన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా దున్నేవారికే భూమి, నమసమాజ స్థాపన కోసం ఉద్యమించాలని అన్నారు. మోదీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెడుతూ అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. అమెరికాతో చేసుకున్న ఒప్పందాలు వ్యవసాయ, పాడి, ఆక్వా రంగాలపై మరింత ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ డెమోక్రటిక్ ఫ్రంట్ కార్యదర్శి మల్లేశం మాట్లాడుతూ ఎల్‌నినో, కరువు, ఆర్నబ్, మురసు తుఫాన్ల కారణంగా రాష్ట్రంలో రైతులు పంటలను కోల్పోయారని వివరించారు. పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు భూమికూరు లక్ష్మణ్ మాట్లాడుతూ నీటి కొరతతో కొన్ని ప్రాంతాల్లో పంటలు ఎండిపోతుంటే, బాపట్ల, తెనాలి, గుంటూరు ప్రాంతాల్లో తుఫాన్ల ప్రభావంతో వరి, మొక్కజొన్న, పత్తి, అరటి పంటలకు నష్టం వాటిల్లిందని తెలిపారు. బాధిత రైతులకు ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని కోరారు. కరువు ప్రాంతాల్లోని రైతులు, కౌలు రైతుల రుణాలను మాఫీ చేయాలని, దేవాదాయ, ధర్మాదాయ భూముల కౌలును రద్దు చేయాలని, పంట నష్టపరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సభలో డీటీఎఫ్ కార్యదర్శి గుమ్మడి కొమరన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు దాంక లచ్చన్న, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు ఎల్. భీమన్న, మైపాల్, పుష్పాక దేవన్న, మల్లేశం, సీహెచ్ ఐలయ్య, చంద్రయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

రెండవ వార్డులో డ్రైనేజ్ పనులు ప్రారంభం

రూ.2 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో పనులకు శ్రీకారం

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం రెండవ వార్డులో డ్రైనేజ్ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ పాటకుల అనూష కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.గ్రామ పంచాయతీకి 15వ ఆర్థిక సంఘం ద్వారా మంజూరైన రూ.2 లక్షల నిధులతో ఈ పనులు చేపట్టారు.వార్డులో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా, మురుగునీరు నిల్వ ఉండకుండా కాలువ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. డ్రైనేజ్ నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు ఇబ్బందులు తగ్గడంతో పాటు పరిసరాల పరిశుభ్రత మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొప్పుల మహేష్,వార్డు సభ్యులు మేర శ్రీనివాస్,మెరుగు రమేష్,ఆవుల రాజు,మల్లెత్తుల నర్సయ్య,ఎదుల్ల కనకయ్య,మానుమండ్ల రామమ్మ,ఎండీ అంకూస్,పాటకుల జోష్ణ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు పాటకుల అనిల్,కొమ్మ పోచాలు,నాయకులు బొంగాని రమేష్,ఎండీ ఫజ్జు, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే విజయరమణారావు జన్మదిన వేడుకలు.

ఓదెల,ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలోని అతి పెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం వద్ద ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ఎదుట కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతోందని అన్నారు.

అదేవిధంగా పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, రానున్న రోజుల్లో పెద్దపల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పిట్టల రవికుమార్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఏఏంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్,సర్పంచులు కనికి రెడ్డి సతీష్, గోలి లింగారెడ్డి, గంగిశెట్టి ప్రభాకర్, నరసింహారెడ్డి, ఆవాల ప్రసాద్, చొప్పరి సంధ్యారాణి కుమార్, కంకణాల లావణ్య భాస్కర్ రెడ్డి, రంగు మల్లేష్ గౌడ్, అంబాల సారమ్మ కొమురయ్య, పడాల భాగ్యలక్ష్మి రాజు, పుప్పాల స్వప్న శంకర్,బొంగోని రమ శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రెడ్డి రజనీకాంత్ గౌడ్, చొప్పరి రాజయ్య, బైరి రవి గౌడ్‌తో పాటు ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు

యూడైస్ ప్లస్ వివరాలను కచ్చితత్వంతో సకాలంలో నమోదు చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త: 202627 విద్యా సంవత్సరానికి సంబంధించిన యూడైస్ ప్లస్ డేటాను జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కచ్చితమైన, స్పష్టమైన, సంపూర్ణ సమాచారంతో సకాలంలో పూర్తి చేయాలని సమగ్ర శిక్ష జిల్లా సమన్వయకర్త చేపూరి మల్లేష్ గౌడ్ సూచించారు. ఈ మేరకు సోమవారం పెద్దపల్లిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మండల రిసోర్స్ బృందాలకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యూడైస్ డేటా ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతి పాఠశాలలోని మౌలిక వసతుల స్థితిగతులు పూర్తిస్థాయిలో ప్రతిబింబించేలా డైస్ ఫార్మాట్‌లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు సంబంధించిన సమాచారాన్ని కూడా క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు పూర్తి చేసిన ప్రతి ఫార్మాట్‌ను మండల రిసోర్స్ బృందాలు సమగ్రంగా పరిశీలించి, వివరాల కచ్చితత్వాన్ని నిర్ధారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల విద్యాధికారులు, టి. సురేందర్ కుమార్, జింక మల్లేశం, రిసోర్స్ ఉపాధ్యాయులు, ఎం.ఐ.ఎస్ కోఆర్డినేటర్లు, విషయ నిపుణులు పి. శంకర్, రవీందర్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

గోపరపల్లిలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే విజ్ఞన్న జన్మదిన వేడుకలు

ఓదెల, ప్రభాతవార్త: ఓదెల మండలం గోపరపల్లి గ్రామంలో పిఏసిఎస్ మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ పీఏసీఎస్ చైర్మన్ గోపు నారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ గోపు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు అనంతరం గ్రామస్తులకు కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని అలాగే ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నిరంతరం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు జంగ అజయ్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు జంగ శ్రీనివాస్, గోపు మనోజ్ రెడ్డి, జంగ రాజిరెడ్డి, కన్నాపురం శ్రీను, బండి అనిల్, సిద్ధు, యాసం రవి, అసరి అనిల్ యాదవ్, బత్తుల అరవింద్, తుంగని రాకేష్, తోట రాములు తదితరులు పాల్గొన్నారు.



నేరాలు-దారుణాలు



ప్రజల ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గ్రీవెన్స్ డేలో బాధితుల నుంచి వినతుల స్వీకరణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: ప్రజల నుంచి అందే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా, చట్టపరిధిలో వేగంగా పరిష్కరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని న్యాయం అందించేందుకు ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో సీపీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో చర్చించి, ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించారు. అర్హులైన బాధితులకు న్యాయం జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదుల విషయంలో అలసత్వం ప్రదర్శించకుండా వెంటనే స్పందించాలని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంలో బాధ్యతగా వ్యవహరిస్తూ పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం, విశ్వాసం కలిగేలా విధులు నిర్వర్తించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మినిస్ట్రేషన్) కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.



స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయాలి..

పోస్టర్ ఆవిష్కరించిన అంబేద్కర్ సంఘం నాయకులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త: రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటై 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ నెల 14న హైదరాబాద్‌లో నిర్వహించనున్న స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక విశ్రాంతి భవనంలో స్వర్ణోత్సవ సభకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కన్వీనర్లు పల్లె శాంతిరాజ్, రమేష్, జిల్లా నాయకుడు బచ్చలి రాజయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లిలో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 14న స్వర్ణోత్సవ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. మండలంలోని అంబేద్కర్ సంఘం అభిమానులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు న్యాతరి శ్రీనివాస్, మంథని రమేష్, ఏ.నగందుల నాంపల్లి, పల్లె శ్రీనివాస్, న్యాతరి మహేందర్, మాటూరి రత్నం, న్యాతరి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



జూలపల్లి, ప్రభాతవార్త: జూలపల్లి మండలం వడుకపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణంతో మహంకాళి లక్ష్మి మరణించడం జరిగింది. గ్రామ సర్పంచ్ పుల్లూరి ప్రశాంతి, దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావులకు, ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి వివరించగా వారు సహృదయంతో స్పందించి 5000/ రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లారపు సంతోష్ కుమార్,కుల పెద్ద మనుషులు మోదింపల్లి చంద్రయ్య, కన్నం రాజేశం,కన్నం శంకర్,మహంకాళి కిట్టు,మహంకాళి రాములు, మహంకాళి రాజయ్య,మహంకాళి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ సేవ

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :

సనాతన ధర్మ ప్రచార సమితి వారి అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద వితరణ సేవ కమిటీ ఆధ్వర్యంలో 7 వ వార్డు లోని అర్బన్ కాలనీ లో ఉన్న వెంకటేశ్వర, శివాలయం ఆవరణలో ఆదివారం ఆశ్వీయుజ అమావాస్య పర్వ దినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ సేవ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ గూగులావత్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పురోహితుల మనోజ్ కుమార్ చారి వైదిక నిర్వ హణలో ముందుగా సామూహిక గోపూజ, అన్నపూర్ణ మాత పూజ సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టగా సుమారు 850 మంది అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కోరుట్ల పట్టణంలో ప్రతి అమావాస్య నాడు పితృదేవతల ప్రీత్యర్థం, లోక కల్యాణం కోసం అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ వాట్సాప్ గ్రూప్ సభ్యుల సహకారంతో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో గత 16 నెలలుగా నిరంతరాయంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్,ప్రధాన కార్యదర్శి బట్టు హరికిష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం,



అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద వితరణ సేవ ప్రోగ్రాం కమిటీ చైర్మన్ వనపర్తి చంద్ర మోహన్, కన్వీనర్ గంప శివ కుమార్, కోశాధికారి మంచాల రమేష్ , అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ కమిటీ సభ్యులు పల్లెర్ల మహేందర్, ఆలయ కమిటీ అధ్యక్షులు చిలువేరి అర్జున్, ఉపాధ్యక్షులు పిట్ట రమేష్, కార్యదర్శి ఉషాకోల విజయ్, స్థానిక వార్డు నాయకులు గుద్దెటి రాజేందర్, ఆధ్యాత్మిక సేవకులు రాచమడుగు శ్రీనివాస్ రావ్, పడాల వెంకటేశ్వర్ రావు, కోటగిరి మహేష్, ముక్క దామోదర్, కొత్త గణేష్ , ఆడెపు నరేష్, తాటికొండ కృష్ణ ప్రహ్లాద్ , వనపర్తి రమ్య తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ రహిత రుణాలతో వ్యాపారులకు చేయూత

కోరుట్ల, ప్రభాతవార్త :



సమాజంలోని పేద, మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే వారికి ఆర్థిక సహాయం అందించడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని సేవామ్యాక్స్ మైక్రో ఫైనాన్స్ ప్రతినిధులు అన్నారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ వడ్డీ రహిత ఆర్థిక సహకారం ద్వారా ప్రజలు స్వయం ఉపాధి పొందుతూ తమ కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలన్నారు. సేవామ్యాక్స్ సంస్థ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఇతర ప్రాంతాల్లోనూ తన సేవలను విస్తరిస్తోందని, ప్రస్తుతం సంస్థకు దేశవ్యాప్తంగా ఆరు బ్రాంచీలు ఉన్నాయని ప్రతినిధులు వివరించారు. తెలంగాణ, కర్ణాటక ప్రాంతాల్లో సుమారు 1.25 లక్షల మంది సభ్యులు ఉన్నారని, ప్రతి నెలా కోట్లాది రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయన్నారు. నిజామాబాద్ బ్రాంచ్ సంస్థలో అతిపెద్ద బ్రాంచ్‌గా కొనసాగుతోందన్నారు. సంస్థ ద్వారా చిన్న వ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారులు, చిరు వ్యాపారులు, పాన్ షాపులు, జ్యూస్ సెంటర్లు తదితర వ్యాపారాలు నిర్వహించే వారికి రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. రుణాలను ఎనిమిది వాయిదాల పద్ధతిలో తిరిగి చెల్లించే విధానం అమలులో ఉందన్నారు. లక్ష రూపాయల రుణానికి ఆరు నెలల కాలానికి రూ. 4వేలు సర్వీస్ ఛార్జీ మాత్రమే తీసుకుంటామని, మూడు నెలల్లోనే రుణం చెల్లిస్తే రూ. 2వేలు మాత్రమే వసూలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 2 ఫిర్యాదులు

కోరుట్ల, ప్రభాతవార్త :



రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో నిర్వ హించిన ప్రజావాణిలో 2 ఫిర్యాదులు అందినట్లు ఆర్డిఓ జివాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు సమస్యల పరి ష్కారం కోరుతూ డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్ లోని పలు మండలాల నుండి ప్రజల సమస్యలు విన్నవించు కోడానికి ప్రజావాణికి వచ్చారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సాను కూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కొడిమ్యాల, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం కొడిమ్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగుతూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు నడిపించాలని కోరుకున్నారు. ఈ వేడుకల్లో మండల అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు నారాయణ గౌడ్, సర్పంచ్ జీవన్ రెడ్డి, కెడిసిబి మాజీ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేశ్, పట్టణ అధ్యక్షుడు వినోద్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అజయ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు స్వామి, సురేందర్ రెడ్డి, సల్మాన్, నజీరొద్దీన్, నర్సయ్య, తిరుపతి రెడ్డి, రాఘవ రెడ్డి, యాది, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్

రాష్ట్ర సెక్రటరీ జెనరల్ హరి అశోక్ కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



తండ్రి, సంరక్షకుడిని కోల్పోయిన 1 వ తరగతి నుంచి పీ జీ వరకు చదువుతున్న మున్నూరు కాపు విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ హైదరాబాద్ కాచిగూడ మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం కార్యనిర్వహణ అధికారి జి రాజన్న ప్రకటన చేసినట్లు తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రెటరీ జనరల్ హరి అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన జగిత్యాల పట్టణ పటేండ్ల వాడలో హరి నర్సయ్య పటేల్, పుప్పాల నారాయణ పటేల్ స్మారక భవన్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు.ఈ నెల 6 వ తేది నుంచి దరఖాస్తు లు స్వీకరిస్తుండగా డిసెంబర్ 6 వ తేదీ వరకు అందజేయవచ్చన్నారు. వివరాలకు సెల్ నెంబర్. 9491627404లో సంప్రదించండన్నారు.ప్రతిభా పురస్కారాలు :పరీక్షల్లో మెరిట్ సాధించిన మున్నూరు కాపు విద్యార్థులు దరఖాస్తులు చేసుకుంటే ప్రతిభా పురస్కారాలు అందజేస్తామని మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం కార్యనిర్వహన అధికారి రాజన్న ప్రకటించినట్లు సమాచారం కోసం తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రటరీ జెనరల్ హరి అశోక్ కుమార్ తెలిపారు. 20252026 విద్యా సంవత్సరంలో ఎస్ ఎస్ సీ నుంచి పీ జీ వరకు మెడిసిన్, ఇంజెనీరింగ్,ఫార్మసీ తదితర ప్రొఫెషనల్ కోర్సుల్లో 80 శాతా నికి పైగా మార్కులతో పాస్ అయిన విద్యార్థులు అర్హులు.దరఖాస్తు ఫారంను మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకో వచ్చని,వివరాలకు ఫోన్ నెంబర్. 04024658160 లో సంప్రదించండని హరి అశోక్ కుమార్ మున్నూరు కాపు విద్యార్థులకు సమాచారం కోసం తెలిపారు.



అత్యంత వైభవంగా దీపావళి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల రెవెన్యూ డివిజన్ పరిధిలోని కోరుట్ల మున్సిపాలిటీ, కోరుట్ల మండలం, కథలాపూర్, మేడిపల్లి, భీమారం మండలాల్లో గ్రామాల్లో దీపావళి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. దీపావళి పండుగ రోజున ప్రజలు తమ ఇళ్లను శుభ్రం చేసి అందంగా అలంకరించి, ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి, దీపాలు వెలిగించి, లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిల్లలు, పెద్దలు కొత్త దుస్తులు ధరించి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. దీపావళి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక నిలుస్తుందని, మన జీవితాల్లోని అజ్ఞానమనే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగును నింపాలని మొక్కలు తీర్చుకున్నారు. దీపావళి పర్వదినం సందర్భంగా పలువురు శ్రీ కేదారేశ్వర స్వామి వ్రతాలు, లక్ష్మీదేవి పూజలు ఘనంగా నిర్వహించి టపాసులు కాల్చి ఆనందంగా గడిపారు.

గడి బురుజుల స్థలంలో కేటాయించిన వీఎల్టీ రద్దు చేయాలి

కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలోని గడి బురుజుల స్థలంలో మున్సిపల్ అధికారులు కేటాయించిన వి ఎల్ టి లను వెంటనే రద్దు చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ అన్నారు. పట్టణంలోని గడి బురుజుల ప్రాంతంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జైనుల కాలంలో ఈ గడి బురుజులను నిర్మించడం జరిగిందని, కోరుట్ల కు ఎంతో చరిత్ర ఉందన్నారు. ఈ ప్రాంతంలో చాలావరకు ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి ప్రాంతంలో కేటాయించిన వి ఎల్ టి లను రద్దు చేయాలన్నారు వీఎల్టీలను రద్దు చేయాలన్నారు. గడి బురుజులను ప్రతి కబ్జా కోరుల నుంచి కాపాడుకోవాల్సిన మన అందరిపై ఉందన్నారు. గడి బురుజుల స్థలం పరిరక్షణకై పార్టీలకతీతంగా ఈ నెల 11న సమావేశం ఏర్పాటు చేశామని, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొట్ట సురేందర్, మహేష్, కిరణ్, నాయకులు రహీం అన్వర్, అతిక్, రవి తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకార కార్మిక సంఘంలో దీపావళి, లక్ష్మీ పూజలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త : మండలంలోని అయిలాపూర్ గ్రామంలోనే శ్రీశ్రీశ్రీ మదిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంతో స్వర్ణకార కార్మిక సంఘం ఆధ్వర్యంలో దీపావళి, లక్ష్మీపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంతో సంఘ అధ్యక్షులు తాడూరి శ్రీనివాస్, సంఘ సభ్యులు, బెజ్జారపు రాజకుమార్, వెంకటస్వామి, తుమ్మనపెల్లి నరేష్, బెజ్జారపు గంగాధర్, కళ్యాణాచారులు తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ను కోరిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్..

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించేలా చర్యలు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ని వారి ఛాంబర్‌లో సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వానాకాలం వరి పంట కోత దశకు చేరుకుందని, జగిత్యాల నియోజ కవర్గంలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే వరి కోతలు ప్రారంభమయ్యాయని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించే క్రమంలో మధ్య వర్తులను ఆశ్రయించి మోసపో కుండా ఉండేం దుకు ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.దీనిపై స్పందించిన కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులతో మా ట్లాడి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఐదు దశాబ్దాల ఉద్యమ ప్రస్థానానికి స్వర్ణోత్సవ సభ

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం

జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడిపల్లి బాపయ్య

స్వర్ణోత్సవ కమిటీ ఎన్నిక.. ముఖ్య అతిథులుగా మంత్రులు, ఎంపీ



పెద్దపల్లి, ప్రభాతవార్త: అంబేద్కర్ ఆశయాలు, దళితుల హక్కులు, సామాజిక న్యాయం కోసం ఐదు దశాబ్దాలుగా సాగిస్తున్న పోరాటాన్ని గుర్తుచేసుకుంటూ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం స్వర్ణోత్సవాలను నిర్వహించనున్నట్లు సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, స్వర్ణోత్సవ కమిటీ చైర్మన్ మామిడిపల్లి బాపయ్య తెలిపారు. సోమవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 22న పెద్దపల్లి ఆర్.ఆర్. మినీ గార్డెన్‌లో ఉదయం 10 గంటలకు స్వర్ణోత్సవ మహాసభ జరగనుందని వెల్లడించారు. ఈ వేడుకలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరవుతారని చెప్పారు. జిల్లాలోని 14 మండలాల నుంచి ప్రతినిధులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులను సభకు తీసుకురావడానికి ఏర్పాట్లు చేస్తున్నామని, ఒక్కో మండలం నుంచి సుమారు 100 మంది చొప్పున వెయ్యి మందికి పైగా పాల్గొనేలా గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నామని వివరించారు. సంఘం కోసం, సామాజిక ఉద్యమాల కోసం విశేషంగా కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు సభా వేదికపై సన్మానం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మహాసభ నిర్వహణ కు ప్రత్యేక కమిటీని ఎన్నుకున్నారు. మామిడిపల్లి బాపయ్య చైర్మన్‌గా, లంక సదయ్య వైస్ చైర్మన్‌గా, మైస రాజేష్ కన్వీనర్‌గా, పొన్నగంటి రాజనర్సు కోకన్వీనర్‌గా, కుక్క అశోక్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులను కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారు. సమావేశానికి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఉత్తర తెలంగాణ జిల్లాల ఇన్‌చార్జి బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి, రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి బి. రాజయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస రాజేష్, జిల్లా నాయకులు కుక్క అశోక్, ఆకునూరి బాల అంకుష్, బొచ్చు శంకర్, పొన్నగంటి రాజనర్సు, నక్క శంకర్, బొల్లి నందయ్య, సుంచు మల్లేష్, పెగడపల్లి నారాయణ, దొమ్మటి శేఖర్, కాసిపేట పోచయ్య, పుల్లూరు మహేందర్, పానుగంటి రాజలింగు, చొప్పదండి మల్లేష్, రామగిరి రమేష్, అక్కపాక రమేష్, మేకల సురేష్, ఎన్. రాజయ్య తదితరులు పాల్గొన్నారు. పెద్దపల్లి, రామగుండం, పరిసర ప్రాంతాల అంబేద్కర్‌వాదులు, అభిమానులు, అభ్యుదయవాదులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

కమ్యూనిస్టు పార్టీకి తాళ్లపల్లి కుటుంబం చేసిన సేవలు చిరస్మరణీయం

ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి.క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలి: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



ఓదెల,ప్రభాతవార్త: కమ్యూనిస్టు పార్టీకి తాళ్లపల్లి కుటుంబం చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆ కుటుంబం పార్టీ నిబద్ధతకు, క్రమశిక్షణకు నిదర్శనమని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కొనియాడారు. ఓదెల మండలం కనగర్తి గ్రామంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి తాళ్లపల్లి రమేష్ సంతాప సభకు సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత రమేష్ స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సంతాప సభ కు సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మడ్డి ఎల్లయ్య అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడారు.పెద్దపల్లి ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ బలంగా ఉండటానికి కనగర్తి గ్రామానికి చెందిన తాళ్లపల్లి కుటుంబం కీలక పాత్ర పోషించిందన్నారు. తాళ్లపల్లి పోశాలు కుటుంబం ఇప్పటికీ కమ్యూనిస్టు పార్టీతో కొనసాగుతున్న చరిత్ర కలిగిందని పేర్కొన్నారు. సింగరేణి ప్రాంతంలో తాళ్లపల్లి శంకరయ్య, మల్లయ్య, ఈ ప్రాంతంలో తాళ్లపల్లి లక్ష్మణ్, రమేష్ ప్రజలకు ఎంతో సేవ చేశారని గుర్తు చేశారు. రమేష్ క్యాన్సర్‌తో మృతి చెందడం పార్టీకి తీరని లోటని, ఎంతో బాధాకరమని అన్నారు. ప్రస్తుత కాలంలో ఆరోగ్య పరిరక్షణకు ప్రకృతిని కాపాడుకోవడం ఎంతో అవసరమని కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, కల్తీ నూనెలు, కలుషిత ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. సాధ్యమైనంత వరకు ప్రతి ఒక్కరూ సొంతంగా కూరగాయలు, పండ్లు పండించుకోవాలని, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. పర్యావరణ కాలుష్యం, ఆహారపు అలవాట్లపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఎల్‌నినో ప్రభావంపై ప్రభుత్వం రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు క్యాన్సర్ నివారణ పై గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు ప్రభుత్వ ఉద్యోగులు కేవలం జీతాల కోసం పనిచేయకుండా తమ విధులపై లోతైన అవగాహన పెంచుకొని బాధ్యతయుతంగా వ్యవహరించాలని అన్నారు ఉపాధ్యాయులు పోలీసులు రెవెన్యూ మండల పరిషత్ అధికారుల తోపాటు ఇతర అధికారులు ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో పని చేయాలని సూచించారు ప్రజల కష్టాల్లో ఉన్నప్పుడు మరణించిన వారి కుటుంబాలను పరామర్శించి ఓదార్చే వాడే నిజమైన నాయకుడు అని పేర్కొన్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు మేధావుల జిల్లాగా ప్రత్యేక గుర్తింపు ఉందని తాళ్లపల్లి కుటుంబంలో మానవతా దృక్పథం సమాజసేవ భావం ఉన్నాయని ప్రశంసించారు కుటుంబానికి చెందిన ఇద్దరు కుమార్తెలను వైద్యులుగా తీర్చిదిద్ది సమాజ సేవకు అంకితం చేయడం అభినందనీయమన్నారు గతము నుండి తాళ్లపల్లి కుటుంబం కమ్యూనిస్టు పార్టీకి అందించిన సేవలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ సుల్తానాబాద్ మాజీ ఎంపీపీ పాల రామారావు సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మిట్టపల్లి వెంకటస్వామి జిల్లా కార్యవర్గ సభ్యులు మడ్డి ఎల్లయ్య సిరిసిల్ల మాజీ కార్యదర్శి గుంటి వేణు బెల్లంపల్లి టౌన్ సెక్రటరీ ఆడపు రాజమోళి ఎఐటియుసి వైస్ ప్రెసిడెంట్ స్వామి ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ డిహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోయిని అశోక్ కనగర్తి మాజీ సర్పంచ్ ఆది మధుసూదన్ రావు, చొప్పరి రాజయ్య సిపిఐ పార్టీ వివిధ పార్టీల నాయకులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా

అడువాల జ్యోతి లక్ష్మణ్

మహిళా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తా: జ్యోతి లక్ష్మణ్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా జగిత్యాల పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్ఎర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. జిల్లాలో మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపే తం చేయడంతో పాటు మహిళలను రాజకీయంగా చైతన్యవంతులను చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్యలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గోల్ కొట్టి.. గోల్డ్ పట్టి!

సింగరేణి కార్మికుడి కుమారుడి ప్రతిభ

ఎంటెక్ సీఎస్ఈలో బంగారు పతకం సాధించిన రవితేజ

గోదావరిఖని, ప్రభాతవార్త: లక్ష్యం ఎంత పెద్దదైనా.. పట్టుదలతో ప్రయత్నిస్తే విజయం సొంతమవుతుందని గోదావరిఖనికి చెందిన ఇంజపురి రవితేజ నిరూపించాడు. సింగరేణి గని కార్మికుడి కుమారుడిగా సాధారణ కుటుంబం నుంచి వచ్చిన అతడు ఉన్నత విద్యలో ప్రతిభ చాటుతూ ఎంటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ)లో బంగారు పతకం సాధించాడు. ఉద్యోగం చేస్తున్నా ఉన్నత విద్యపై ఆసక్తిని వదులుకోకుండా మళ్లీ చదువుపై దృష్టి సారించి లక్ష్యాన్ని చేరుకున్నాడు. చిన్నప్పటి నుంచే చదువుపై మక్కుగోదావరిఖని గాంధీనగర్‌కు చెందిన సింగరేణి కార్మికుడు ఇంజపురి నర్సయ్య, విజయలక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. పెద్ద కుమారుడైన రవితేజ స్థానిక సెయింట్ పాల్ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేశాడు. అనంతరం కరీంనగర్‌లోని ఎస్ఆర్ కళాశాలలో ఇంటర్మీడియట్, వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చదివాడు. చిన్నప్పటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదువులో ముందుండేవాడు.ఉద్యోగాన్ని వదిలి.. లక్ష్యంవైపుబీటెక్ పూర్తయ్యాక హైదరాబాద్‌లోని ఓ సంస్థలో సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా ఉద్యోగం సంపాదించాడు. అయినప్పటికీ ఉన్నత విద్యను అభ్యసించి తన ప్రతిభను నిరూపించుకోవాలన్న ఆకాంక్ష అతడిలో బలంగా ఉండేది. దీంతో ఉద్యోగ జీవితానికి విరామమిచ్చి తిరిగి విద్యార్థిగా మారాడు. వాగేశ్వరి కళాశాలలో ఎంటెక్ సీఎస్ఈలో చేరి లక్ష్యం సాధనకు కృషి చేశాడు.కష్టానికి దక్కిన బంగారు పతకంక్రమశిక్షణ, నిరంతర అధ్యయనం, పట్టుదలతో చదివిన రవితేజ ఎంటెక్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. కళాశాలలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలో విశ్వవిద్యాలయ ప్రముఖుల చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నాడు. తన విజయాన్ని తల్లిదండ్రులకు అంకితం చేశాడు. కుమారుడి ఘనతతో నర్సయ్య, విజయలక్ష్మి దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. రవితేజను బంధుమిత్రులు, స్థానికులు అభినందించారు.



11వ వార్డు లో ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీగోడ నిర్మించాలి

మున్సిపల్ కమిషనర్‌కు కౌన్సిలర్ల వినతి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలోని 11వ వార్డు ఇందిరా ప్రియదర్శిని కాలనీలో ఉన్న ఎంపీపీఎస్ ఐపీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ప్రహరీగోడ నిర్మించాలని కోరుతూ 11వ వార్డు కౌన్సిలర్ రెబస్ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని నిర్మాణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.2001లో ప్రారంభమైన ఈ పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు విద్యాబోధన కొనసాగుతుండగా, ప్రస్తుతం 38 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాలకు ప్రహరీగోడ లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పశువులు, కుక్కలు, కోతులు పాఠశాల ఆవరణలోకి వస్తున్నాయని,విద్యార్థులు ఎలాంటి భయాందోళనలు లేకుండా ప్రశాంత



వాతావరణంలో చదువుకునేందుకు పాఠశాల చుట్టూ ప్రహరీగోడ నిర్మాణం అత్యవసరమని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి అవసరమైన నిధులు కేటాయించి, త్వరితగతిన నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు రెబ్బాస్ మహేష్ యాదవ్, కాజా అజీమ్, ఎంఈవో కనకతార, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలి

మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్ పల్లి పట్టణ ప్రజలందరి జీవితాలలో దీపావళి పండుగ సందర్భంగా సుఖ సంతోషాలు నిండాలని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు ఆదివారం దీపావళి సందర్భంగారాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మెట్‌పల్లి పట్టణంలోని 7వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారుల ఇంట్లో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ లబ్ధిదారుల కుటుంబంతో కలిసి పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు, చిన్నారులకు టపాసులు అందించి వారితో కలిసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని ఇందిరమ్మ లబ్ధిదారుల ఇంట్లో దీపావళి జరుపుకోవడం ఆనందంగా



ఉందన్నారు. పట్టణ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్షి స్తూ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రైసోద్దీన్, కౌన్సిలర్లు మాసుల ప్రవీణ్, ధర్మపురి వేణుగోపాల్, జాకీర్, ఆకుల సురక్ష, రాజగోపాల్, నాగరాజు, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో ప్రభుత్వ భూముల ఆక్రమణలను అరికట్టాలి

మల్లాపూర్, ప్రభాతవార్త:

మల్లాపూర్ మండల కేంద్రంలోని గాంధీనగర్ పక్కన, బర్లమందా సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని, వాటిని పరిరక్షి ంచేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ మోరపు గంగరాజం కోరారు.ఈ మేరకు సోమవారం నిర్వహించిన ప్రజా మల్లాపూర్ ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మోరపు గంగరాజం మాట్లాడుతూ, మల్లాపూర్ గ్రామానికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో అనేక మంది ఇళ్లు నిర్మించుకున్నప్పటికీ వారికి ఇప్పటివరకు ఆన్‌లైన్ నమోదు చేయని పరిస్థితి ఉందని, అలాంటప్పుడు ప్రభుత్వ భూములను ఆక్రమించి ఆన్‌లైన్ నమోదు చేయడం



ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు.ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవడం వల్ల భవిష్యత్తులో ప్రభుత్వ భవనాల నిర్మాణానికి స్థలాలు అందుబాటులో లేకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయమై గతంలో పలుమార్లు రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ తగిన చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు.ప్రభుత్వ భూములను గుర్తించి, ఆక్రమణలను అరికట్టాలని, అక్రమ పట్టాలు జారీ చేసినట్లు తేలితే వాటిని చట్టప్రకారం రద్దు చేయాలని, ప్రభుత్వ భూములకు శాశ్వత రక్షణ కల్పించాలని మోరపు గంగరాజం అధికారులను కోరారు.ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తులని, వాటిని కాపాడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన సర్పంచ్ లక్ష్మణ్

మల్లాపూర్ ప్రభాతవార్త:

మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సోమవారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్ మణ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బండి సత్యనారాయణతో కలిసి విద్యార్థుల హాజరు శాతం, యూనిఫామ్‌ల పంపిణీ, కళాశాలలోని మౌలిక సదుపాయాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.కళాశాలలో హాజరు శాతం తక్కువగా ఉన్న విద్యార్థుల వివరాలను తెలుసుకున్న సర్పంచ్, విద్యార్థుల తల్లిదండ్రులను నేరుగా కలిసి వారిని క్రమం తప్పకుండా కళాశాలకు పంపించేలా అవగాహన కల్పిస్తానని తెలిపారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ.. పరీక్షలు సమీపిస్తున్నందున సమయాన్ని వృథా చేయకుండా పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువులు,



కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి, అధ్యాపకులు నంచర్ల రాజేష్, ఏ. శ్రీను, ఏ. నరేష్, రజిత, రజని, రాజేందర్, ఎనిమిదో వార్డు సభ్యుడు ముష్కరి రమేష్, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి (ఏవీఆర్) తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర ధరలకు అనుగుణంగా రైతులకు మద్దతు ధర చెల్లించాలి

మల్లాపూర్, ప్రభాతవార్త:

నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించడంతో పాటు, పంటలు పండిస్తున్న రైతులకు కూడా న్యాయం చేయాలని పలువురు కోరారు. పంట చేతికి రాకముందు సన్నధాన్యానికి క్వింటాలుకు రూ.3,500 నుంచి రూ.4,500 వరకు ధరలు పలికాయని, అయితే ప్రస్తుతం బియ్యం ధరల పెరుగుదలతో సామాన్య వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.వినియోగదారుల ఇబ్బందులను గుర్తించి బియ్యం ధరలను నిర్ణయిస్తున్న ప్రభుత్వం, పంటలు పండించడానికి కష్టపడుతున్న రైతుల



పరిస్థితిని కూడా అర్థం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన బియ్యం ధరలకు అనుగుణంగా, నిర్దేశించిన లెక్కల ప్రకారం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి వారిని ఆదుకోవాలని కోరుతూ సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాసర భూమారెడ్డి, మైపాల్, జలపతి తదితరులు పాల్గొన్నారు.



వరి ధాన్యం మద్దతు ధరకై ప్రజావాణి లో పిర్యాదు

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త



సన్న రకం వరి ధాన్యం కు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించాలని రైతులు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం ఎంపిడివో మహేందర్ రెడ్డికి పిర్యాదు చేశారు.ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ.. గత 20 రోజుల క్రితం నిజామాబాద్ జిల్లా ప్రాంతంలో సన్న వడ్ల కి క్వింటల్ సుమారు రూ.4000/ నుండి 4200/ వరకు ధరతో కొనుగోలు చేయడం జరిగిందని,మన జగిత్యాల ప్రాంతానికి వరి కోతలు వచ్చేసరికి కేవలం రూ.2600/ మాత్రమే ధర రావడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఈవిషయం దృష్టిలో పెట్టుకొని రైతాంగాన్ని ఆదుకొని రూ.3500/ కి తగ్గకుండా సన్న రకం వరి కొనుగోలు చేయాలని, ప్రభుత్వం చెప్పిన విధంగానే రాష్ట్ర రైతాంగమంతా ఏడు రకాల సన్న వడ్లు మాత్రమే నాటి పంట పండించడం జరిగిందని పేర్కొన్నారు.అలాగే రబీ లో వరి వేయొద్దు అంటున్నారు కాబట్టి, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మేము పాటిస్తున్నామని,మద్దతు ధర ఇచ్చి అదనపు బోనస్ కింద కొనుగోలు చేసి, రైతాంగాన్ని ఆదుకోవాల్సి ందిగా పిర్యాదు లో పేర్కొన్నారు.ఈకార్యక్రమం లో జిల్లా రైతు ఐక్యవేదిక అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి,నాయకులు మారు మురళీధర్ రెడ్డి,మహేందర్ రెడ్డి,అనిల్, శ్రీనివాస్,రవి, జగదీష్,నాగేంద్ర,రాజేశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి

ఎంపిడివో మహేందర్ రెడ్డి.

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో మహేందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై 12దరఖాస్తు లు వచ్చినట్లు,అందులో రెవెన్యూ 2,మున్సిపల్ 5,ఆర్టీసీ 1,పోలీస్ 1,పంచాయతీ రాజ్ 2,వ్యవసాయ శాఖ 1,దరఖాస్తు లు తీసుకోవడం జరిగిందని ఎంపిడివో తెలిపారు. ఈకార్యక్రమ లో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి,ఎంఈఓ కనకతార, పశు వైద్యాధికారి డాక్టర్ ఆశ్విని,తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధి నా ఏకైక లక్ష్యం

వెంకట్రావుపేట్ సర్పంచ్ వెంకటేష్

మల్లాపూర్ ప్రభాతవార్త



మల్లాపూర్ మండలం వెంకట్రావుపేట్ గ్రామం లో జువ్వాడి నర్సింగా రావు చొరవతో వి బి జి రాంజి పథకం ద్వారా నూతన గ్రామ పంచాయతీ భవనము కి 30 లక్షల నిధులు మంజూరు అయ్యాయని ఆదివారం ఒక ప్రకటనలో సర్పంచ్ కనుముల వెంకటేష్ తెలిపారు.ఇట్టి నిధులు మంజూరు చేయించానికి కృషి చేసిన జువ్వాడి నర్సింగా రావు కి గ్రామ ప్రజల తరుపున ధన్యవాదములు తెలియజేసారు.. గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం యువ సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నా లక్ష్యమని గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. అలాగే గ్రామంలో బ్యాంకు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు అన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

పెండింగ్ అర్జీలపై నిరక్ష్యం వహిస్తే
అధికారులపై చర్యలు.
అదనపు కలెక్టర్ బి. హరిసింగ్.. ప్రజావాణికి 56 దరఖాస్తులు

.సూర్యాపేట, నవంబర్ 09, ప్రభాతవార్త:

ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల నుంచి అందే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి. హరిసింగ్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు.



ఇసుక ట్రాక్టర్లకు దారి ఇవ్వం

మా పొలాలను మేము కాపాడుకుంటాం
ప్రజావాణిలో తహసీల్దార్ కు ఆవునూర్ గ్రామస్థుల వినతి



ముస్తాబాద్ ప్రభాత వార్త:

ఇసుక అవసరాల కోసం పాత బండ్లబాటను రహదారిగా మార్చి ఇసుక రవాణాకు అనుకూలంగా మార్చే ప్రయత్నం చేయడంతో అవునూర్ గ్రామస్థులు సోమవారం ఎంపిడిఓ కార్యాలయం ముందు ఆందోళన వ్యక్తం చేశారు.ఇసుక రవాణా కోసం పొలాలనుండి దారి ఇవ్వమని ముస్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి లో అవునూర్ గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపొలాల కు వెళ్లే బాట సుమారు 46 ఏళ్ల క్రితం పొలాలకు వెళ్లేందుకు ఏర్పాటు చేసుకున్న చిన్న బండ్ల బాటను విస్తరించి,ఆ మార్గం గుండా ఇసుక ట్రాక్టర్లను నడిపించేందుకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.ఈ క్రమంలో పంట పొలాలు ధ్వంసమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అవునూర్ గ్రామంలోని ఏటిగడ్డ వీధి నుంచి ఉన్న చిన్న దారిని ఇసుక రవాణా కోసం విస్తరించే ప్రయత్నం జరుగుతోందని గ్రామస్థులు పేర్కొంటున్నారు.ప్రస్తుతం ఉన్నదారి గుండా ఇసుక ట్రాక్టర్లు రాకపోకలు కొనసాగిస్తే సుమారు 50 నుంచి 60 కుటుంబాలకు నష్టం వాటిల్లే ప్రమాదం వుందని,వారి జీవనోపాధికి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉందని ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికే ఇరుకుగా ఉన్న బాట గుండా భారీ ట్రాక్టర్లు వెళ్లడం వల్ల ఇళ్లకు, పొలాలకు నష్టం జరిగే ప్రమాదం ఉందని,ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ మార్గం గుండా ఇసుక రవాణాను అనుమతించవద్దని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.అధికారులు ఇసుక ట్రాక్టర్ల రాకపోకలకు అనుమతిస్తే గ్రామ ప్రజలతో కలిసి రాస్తారోకో చేపట్టేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు.ఈ సమస్యపై సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అవునూర్ గ్రామస్థులు అధికారులకు వినతిపత్రం అందజేశారు.పాత బండ్ల బాటను యధావిధిగా ఉంచాలని,పొలాలకు ఇళ్లకు నష్టం కలిగించేలా రహదారి విస్తరణ చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమం లో సరకొండ రామ్ రెడ్డి,నర్రప్రశాంత్ రెడ్డి,కటకం భాగ్యమ్మ, కటకం మహేష్, శ్యాగరాజయ్య,సొల్ల రాములు, శ్యాగ గౌరవ్వ లు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ డే లో 16 ఫిర్యాదులు స్వీకరణ

జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే
సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే తెలిపారు .సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 16 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

సమ్మెను విజయవంతం చేయాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు పిలుపు
ఇల్లంతకుంట, ప్రభాతవార్త



రాష్ట్ర పిలుపులో భాగంగా ఈ నెల13న జిల్లా కేంద్రములో నిర్వహించనున్న భవన నిర్మాణ కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు పిలుపునిచ్చారు.సోమవారం ఇల్లంతకుంట మండలం వల్లంపట్లలో సుతారి సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ 55 ఏళ్లు నిండిన కార్మికులకు నెలకు రూ.5 వేల పెన్షన్,వివాహానికి రూ.లక్ష, ప్రసవానికి రూ.50 వేల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమ నిధులను ఇతర రంగాలకు మళ్లించవద్దన్నారు.సమావేశంలో సంఘం అధ్యక్షుడు మారుపాక రామస్వామి,కార్యదర్శి డప్పు స్వామి,కోశాధికారి కొత్తపల్లి రవిచారి,జక్కనపెల్లి రవి,మల్లమారి కనకరాజు,మంద రాజేందర్,చంద్రమోళి,ఎర్రవెల్లి బాబు,శ్రీను,రాజు,లచ్చయ్య,జక్కనపెల్లి లక్ష్మణ్,ఎల్లయ్య,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త



పంచాయతీ సిబ్బందికి దీపావళి కానుకగా నూతన వస్త్రాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండలంలోని దాచారం గ్రామ పంచాయతీ సిబ్బందికి దీపావళి పండుగను పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు నూతన వస్త్రాలను అందజేశారు.పండుగ వేళ పంచాయతీ సిబ్బందిలో ఆనందాన్ని నింపుతూ సర్పంచ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ పంచాయతీ అభివృద్ధి,పారిశుద్ధ్య నిర్వహణ,ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.పంచాయతీ సిబ్బంది కష్టాన్ని గుర్తించి,పండుగ సందర్భంగా వారికి నూతన వస్త్రాలు అందించడం సంతోషంగా ఉందని తెలిపారు.దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని,గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.గ్రామ అభివృద్ధిలో పంచాయతీ సిబ్బంది ఇదే ఉత్సాహంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోడి ముంజ అనిత విక్రమ్,వార్డు సభ్యులు గజ్జల దేవరాజ్,బర్ల రమేష్,జాపా భాస్కర్ రెడ్డి,జక్కుల రజిత రమేష్,పొన్నం వైష్ణవి, చందు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

:ప్రజావాణిలో ప్రజలు సమర్పించే దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ హాజరై ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.దరఖాస్తులను పెండింగ్ లను ఉంచకుండా చూడాలని, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 66 దరఖాస్తులు స్వీకరించారు.ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు..

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

సూర్యాపేట, నవంబర్ 09, ప్రభాతవార్త:

ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల నుంచి అందే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి. హరిసింగ్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతఅధికారులుకావాలని స్పష్టం చేశారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

పలు సమస్యలపై వినతులు స్వీకరించిన

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 32



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు, వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూజిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని, సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్దేశిత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32 ఫిర్యాదులు, వినతులు అందాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ, డిఆర్ఓ కె. వై ప్రసాద్, ఆర్డీవో లు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహా రావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

నీటి పొదుపే భవిష్యత్తుకు భరోసా

ఎల్‌నినో ప్రభావాలపై గ్రామంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల అవగాహన..

సైబర్ నేరాలు, చట్టాలపై విద్యార్థులకు అవగాహన



కొడిమ్యాల, ప్రభాతవార్త: ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పుల నేపథ్యంలో నీటి విలువను గుర్తించి ప్రతి ఒక్కరూ పొదుపు పాటించాలని కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజలకు పిలుపునిచ్చారు. రామకృష్ణాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరంలో భాగంగా నాలుగవ రోజు ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల ఎదురయ్యే సమస్యలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వాలంటీర్లు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించడంతో పాటు ఇంటింటికీ వెళ్లి నీటి సంరక్షణ ఆవశ్యకతను వివరించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతంలో మార్పులు, నీటి కొరత వంటి సమస్యలు తలెత్తే అవకాశాలున్నాయని, ముందస్తు జాగ్రత్తగా నీటిని వృథా చేయకుండా వినియోగించాలని సూచించారు. నీటి కొరత కారణంగా ప్రజారోగ్యంపై పడే ప్రభావాలను వివరించారు. రైతులను కలిసి తక్కువ నీటితో సాగయ్యే పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, పంట మార్పిడి విధానాలను పాటించాలని అవగాహన కల్పించారు. అనంతరం మధ్యాహ్నం విద్యార్థులు – సామాజిక విలువలు అనే అంశంపై ప్రిన్సిపాల్ పి. గోపాల్ అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కేవలం విద్యకే పరిమితం కాకుండా సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న న్యాయవాది గుడిపెల్లి మహేష్ పోక్సో చట్టం సహా వివిధ చట్టాల గురించి వివరించారు. బాలల రక్షణ, చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండటం ప్రతి ఒక్కరికీ అవసరమని పేర్కొంటూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదువుపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లా లీడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ లిటరసీ కౌన్సిలర్ కోట మధుసూదన్ మాట్లాడుతూ పెరుగుతున్న డిజిటల్ లావాదేవీల నేపథ్యంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బ్యాంకు ఖాతాల్లోని నగదును సైబర్ నేరగాళ్లు వివిధ మార్గాల్లో ఎలా దొంగిలిస్తున్నారో ఉదాహరణలతో వివరించారు. ఓటీపీలు, ఏటీఎం వివరాలు, బ్యాంకింగ్ రహస్య సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. భాస్కర్, అధ్యాపకులు నాంపల్లి, జయశీల, నర్సయ్య, శ్యామ్ కుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

బతుకు దెరువుపై బెదిరింపులు..

న్యాయం చేయాలంటూ కలెక్టరేట్‌లో ఫిర్యాదు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న భర్తకు వైద్యం అందించేందుకు,పిల్లల చదువుల భారాన్ని మోసేందుకు కాలనీలో చిన్న వ్యాపార నిమిత్తం ఏర్పాటు చేసుకున్న టేలా ని తీసివేయాలంటూ కొందరు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతున్నారని జగిత్యాల మండలం నూకపెల్లి అర్బన్ కాలనీకి చెందిన బాధితురాలు రామగిరి హరిత ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం హరిత మాట్లాడుతూ తన భర్త శ్రీనివాస్‌కు ఒక కిడ్నీ ఫెయిల్ కావడంతో ఏ పనీ చేయలేని పరిస్థితి నెలకొందని,కుటుంబ పోషణ నిమిత్తం రోడ్డు నంబర్ 20లోని ఖాళీ స్థలంలో చిన్న కిరాణం బండి ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు.అయితే కాలనీకే చెందిన ఆరుముల్ల గంగారెడ్డి,తోపారపు రజినీకాంత్ అనే వ్యక్తులు సదరు టేలాను వెంటనే తొలగించాలని,లేకుంటే కత్తులతో పొడిచి చంపుతామని ప్రాణహాని బెదిరింపులకు దిగుతున్నారని వాపోయారు. ఎదురుతిరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిస్తూ తమ కుటుంబాన్ని మానసికంగా తీవ్ర క్షోభకు గురిచేస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు.ప్రాణాంతక బెదిరింపులకు పాల్పడుతున్న సదరు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని,తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్ట్యా మున్సిపల్ అధికారుల ద్వారా వ్యాపార నిర్వహణకు అనుమతులు ఇప్పించి న్యాయం చేయాలని ఆమె అధికారులను అభ్యర్థించారు.

సామాజిక బాధ్యతతో ముందుకు..

తల్లిదండ్రుల స్మారకార్థం సీసీ కెమెరాల విరాళం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అనంతారం గ్రామంలోని ప్రధాన రహదారి చౌరస్తా వద్ద ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని జీకూరి మహేష్ తమ తల్లిదండ్రుల స్మారకార్థం ఉచితంగా మూడు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. కెమెరాల అమరికతో పాటు వాటికి అవసరమైన పూర్తి సాంకేతిక సామగ్రిని వారే స్వయంగా సమకూర్చి తమ ఉదారతను చాటుకున్నారు. నిత్యం వాహనాల రాకపోకలు,ప్రజల సంచారంతో రద్దీగా ఉండే ప్రధాన చౌరస్తాలో సీసీ కెమెరాలను అందుబాటులోకి తీసుకురావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ నిఘా వ్యవస్థ ద్వారా గ్రామంలో అవాంఛనీయ సంఘటనల నివారణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు ఎంతగానో తోడ్పడుతుందని గ్రామస్థులు పేర్కొన్నారు.గ్రామాభ్యుదయం, ప్రజా రక్షణ పట్ల సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి సహకారం అందించిన జీకూరి మహేష్‌తో పాటు వారి కుటుంబ సభ్యులకు అనంతరం గ్రామ ప్రజలు,ప్రజాప్రతినిధులు ప్రత్యేక అభినందనలు తెలిపి,హృదయపూర్వక కృతజ్ఞతలు చాటుకున్నారు. మహేష్ చేపట్టిన ఈ స్వచ్ఛంద సేవా కార్యక్రమం మరెందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని స్థానికులు కొనియాడారు.

జగిత్యాల వార్త



ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారని బాధితులు ప్రజావాణిలో ఫిర్యాదు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త,

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం ల్యాగలమర్రి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు ప్రజావాణిలో సోమవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు ఫిర్యాదు చేశారుఈ సందర్భంగా బాధితురాలు జ్యోతి మాట్లాడుతూ మాకు ప్రభుత్వం 2025లో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు మంజూరు చేయగా, నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అనీ అయితే గ్రామంలోని కొంతమంది వ్యక్తులు నిర్మాణ పనులకు అడ్డంకులు సృష్టిస్తూ కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితులు ఆరోపించారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనప్పటికీ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కొంతమంది వ్యక్తుల ఆరోపణల ఆధారంగా కాకుండా, ప్రభుత్వ రికార్డులు, వాస్తవ పరిస్థితుల పరిశీలించి ఇంటి నిర్మాణానికి అడ్డంకులు సృష్టిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

సీనియర్ సిటిజెన్ల దీపావళి సమ్మేళనం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో దీపావళి పండుగ సందర్భంగా సోమవారం సీనియర్ సిటిజెన్ల దీపావళి సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ భారతీయతకు నిలువుటద్దంలా నిలిచే దీపావళి పండుగ అంటే చీకటిపై వెలుగుకు, చెడుపై మంచికి ఇది విజయ సంకేతమన్నారు. దీపావళి వెలుగుల్లో అంతకన్నా మించిన బంధాలు, అనుబంధాల స్మరణలు ప్రతిఫలిస్తుంటాయిన్నారు. అనంతరం జిల్లా నుంచి వెళ్లి వివిధ నగరాల్లో స్థిరపడి పండుగ సందర్భంగా హరి అశోక్ కుమార్ ఆహ్వానం మేరకు పుట్టి పెరిగిన జగిత్యాల లో చిన్న నాటి స్నేహితులను కలవడానికి వచ్చిన వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన సీనియర్ సిటిజెన్లను హరి అశోక్ కుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, పూసాల అశోక్ రావు, ఉపాధ్యక్షులు ఎం. డి. యా కూబ్, కొయ్యడ సత్య నారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొబ్బాటి కరుణ,ధర్మపురి అధ్యక్షులు కండ్ల గంగాధర్, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం,బుగ్గారం కార్యదర్శి దుబ్బేశం, జగిత్యాల పట్టణ అధ్యక్షులు మానాల కిషన్, సింగం గంగాధర్, భాస్కర్, పుప్పాల నర్సింగారావు, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం.

అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారు.
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్.
ఏడాదిలోగా నగరంలోని గల్లీల్లో అంతర్గత రహదారుల నిర్మాణం పూర్తి చేస్తాం.
పొన్నం ప్రభాకర్‌తో కలిసి అభివృద్ధి పనులకు శ్రీకారం

కరీంనగర్, ప్రతినిధి

నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పనిచేస్తుంటే కొందరు లేనిపోని వివాదాలు సృష్టిస్తూ పనులకు అడ్డంకులు కల్పిస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు.అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలను ప్రజలు గమనించాలని, అలాంటి వారి మాటలు, ప్రచారాలను పట్టించుకోవద్దని కోరారు. ఏడాదిలోగా కరీంనగర్ నగరంలోని ప్రతి గల్లీలో అంతర్గత రహదారుల నిర్మాణం పూర్తి చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.సోమవారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి కరీంనగర్ నగరంలో పలు అభివృద్ధి పనులకు వారు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా 46వ డివిజన్ రాంనగర్‌లో రూ.1.50 కోట్లతో యూఐడీఎఫ్ నిధుల ద్వారా చేపట్టనున్న బాక్స్ టైప్ మురుగు కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారంకరీంనగర్‌లో దీర్ఘకాలంగా ఉన్న డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. అమృత్ పథకం కింద రూ.17 కోట్లు, యూసీఎఫ్ కింద మరో రూ.80 కోట్లతో సమస్యకు పరిష్కారం చూపనున్నట్లు తెలిపారు. అమృత్ నిధులతో చేపట్టే పనులకు టెండర్ల ప్రక్రియ ప్రారంభమైన సమయంలో కొందరు వివాదాలు సృష్టిస్తూ పనులను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ పాలనలో డంపింగ్ యార్డు సమస్యను పట్టించుకోలేదని, నయాపైసా నిధులు కేటాయించలేదని విమర్శించారు.గతంలో కేంద్రం నుంచి కరీంనగర్ అభివృద్ధికి నిధులు మంజూరైనా రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయకపోవడంతో పలు పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్రం నిధులు తీసుకురావడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలని, ప్రస్తుతం నగరాభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు.అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా సహకరించాలికరీంనగర్ ప్రజలు వాస్తవాలను గుర్తించాలని, చిల్లర రాజకీయాలు చేసే వారి మాటలకు ప్రభావితం కావద్దని బండి సంజయ్ సూచించారు. గతంలోనూ లేనిపోని వివాదాలు సృష్టించి నగర ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలు జరిగాయని వ్యాఖ్యానించారు. అధికారులు టెండర్ల ప్రక్రియలో నిబంధనల ప్రకారం వ్యవహరించాలని సూచించారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.ఉమ్మడి జిల్లా అభివృద్ధికి సమష్టి కృషి: పొన్నంరాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నికల అనంతరం అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులంతా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులతో



కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. వ్యక్తిగత రాజకీయాలకు అతీతంగా జిల్లా ప్రగతి కోసం సమష్టిగా పనిచేయాలని నిర్ణయించుకున్నామన్నారు.ఉమ్మడి జిల్లాలో 70 నుంచి 90 శాతం వరకు పూర్తయి వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. భీమదేవరపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశామని, జమ్మికుంట, హుస్నాబాద్‌లో కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు. ఎల్ఎల్బీ, ఎల్ఎల్ఎం, ఫార్మసీ, ఇంజినీరింగ్ వంటి ఉన్నత విద్యా కోర్సులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యంఅసంపూర్తిగా ఉన్న వైద్య కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేయడంతోపాటు వైద్యరంగాన్ని అభివృద్ధి చేస్తామని పొన్నం తెలిపారు. విద్య, వైద్యం, పారిశ్రామిక పార్కులు, మౌలిక సదుపాయాల కల్పనకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తున్నామన్నారు. సింగరేణి, ఎన్టీపీసీ, గోదావరి జలవనరులతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు అభివృద్ధిలో అపార అవకాశాలున్నాయని పేర్కొన్నారు.వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కాళేశ్వరం, కొత్తకొండ ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ఎలగందుల ఖిల్లాతోపాటు ఇతర పర్యాటక ప్రాంతాలు, జలవనరుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పెరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా కరీంనగర్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.పేదలకు అసంపూర్తి ఇళ్లను అందిస్తాంకరీంనగర్‌లో అసంపూర్తిగా ఉన్న రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి పేదలకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆర్థిక మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరినట్లు పొన్నం వెల్లడించారు. ప్రజలకు సంబంధించిన ఉమ్మడి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. జిల్లా అభివృద్ధికి అవసరమైన సూచనలు చేస్తూ జర్నలిస్టులు కూడా భాగస్వాములు కావాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వీలైనన్ని నిధులు తీసుకొచ్చి ఉత్తర తెలంగాణలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన జిల్లాగా ఉమ్మడి కరీంనగర్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు, స్థానిక కార్పొరేటర్ మల్లికార్జున రాజేందర్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

మా ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకలు
పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ
అన్నారంలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండలంలోని అన్నారం గ్రామంలో మా ఇందిరమ్మ ఇళ్లల్లో దీపావళి కార్యక్రమంలో భాగంగా మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ లబ్ధిదారులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కమ్మపల్లి సత్యనారాయణకు గ్రామ మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికి, పూల వర్షం కురిపించారు. బస్టాండ్ చౌరస్తా నుండి డీజే పాటలతో భారీ ర్యాలీ గా గ్రామానికి చెందిన రామగిరి విజయ ప్రకాష్ లబ్ధిదారుల ఇంటి వద్దకు చేరుకున్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లికి ఇంటి యజమానులు దిష్టి తీసి లోపలికి ఆహ్వానించారు. నూతనంగా నిర్మించిన ఇంద్రమ్మ ఇంటిని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులైన దంపతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూడడమే రేవంత్ రెడ్డి సర్కార్ లక్ష్యమన్నారు. మానకొండూరు నియోజకవర్గం లో 3500 ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ ఒక్క డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేసిన దాఖలాలు లేవని, ప్రజలను మాయ మాటలతో మోసం చేశారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇల్లు పేదల ఆత్మగౌరవానికి ప్రతికలనీ అన్నారు. ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి పేదల సొంతింటి కలను సహకారం చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన పేదలకు ఇండ్ల కేటాయింపుల్లో ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, ఎంపీడీవో వరలక్ష్మి, ఎంపీఓ సతీష్ రావు, మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బొట్ల స్వరూప కిషన్, మార్కెట్ చైర్మన్ రేవెల్లి రాజాలింగం, వైస్ చైర్మన్ రేమిడి శ్రీనివాసరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్ల పెళ్లి సంపత్ గౌడ్, మద్దికుంట సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్, మార్కెట్ మాజీ చైర్మన్ మర్రి ఓదెలు, మాజీ వైస్ చైర్మన్ తిరుమలరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సారయ్య, బందెల మహేందర్, బండి మల్లేష్, గుడాల మహేందర్, కోండ్ర సురేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ, హౌసింగ్ అధికారులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

ఇందిరమ్మ ఇళ్లల్లో దీపావళి సంబరాలు

కొత్తపల్లి ప్రభాతవార్త



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి కొత్తపల్లి లోని 17 , 18వ డివిజన్ల లో గల ఇందిరమ్మ ఇళ్లల్లో దీపావళి పండుగ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి డిసిసి కార్యదర్శి పొన్నం సత్యనారాయణ గౌడ్ ల ఆధ్వర్యంలో ఘనంగా దీపావళి సంబరాలు జరుపుకున్నారు కొత్తపల్లికి చెందిన కొమురవెల్లి లావణ్య పెంటి శ్రీలత లకు మంజూరై నిర్మాణం పూర్తయిన ఇళ్లల్లో వారికి నూతన వస్త్రాలు సమర్పించి స్వీట్లు తినిపించి కుటుంబ సభ్యులతో కలిసి బాలాసంచా కాల్చి ఆనందోత్సాహాల మధ్య వేడుకలు నిర్వహించారు . ఈ సందర్భంగా డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు కొన్ని లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపాయని పేదవాడి సొంతింటి కల నెరవేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పేదవాడి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకలు నిర్వహించామని వచ్చే రెండో విడత ఇందిరమ్మ ఇళ్లలో కొత్తపల్లికి వందకు పైగా నూతన ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ అర్బన్ డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుక హనుమంత్ రెడ్డి డిసిసి కార్యదర్శి గున్నాల రమేష్ 17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ గారు 18వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్ కరీంనగర్ జిల్లా సెల్ ఉపాధ్యక్షులు దుబ్బాసి కుమార్ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి యస్వడా రాజ్ కుమార్ కొత్తపల్లి సోషల్ మీడియా ఇంచార్జ్ భూష వీరేశం చింతల శ్రీనివాస్ రెడ్డి భోగ రాజేశం బైరి మహేష్ రావర్తి రాజు పొన్నం భూమా గౌడ్ ఎర్రోళ్ల మల్లేశం ఫహద్ ఘనీ తదితరులు పాల్గొన్నారు

స్వంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.

పేదల కండ్లల్లో దీపావళి వెలుగులు మొట్టమొదటి దీపావళి
ఆనందంగా జరుపుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు.
మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.

కరీంనగర్, ప్రభాతవార్త :



ఇల్లులేని ప్రతిఒక్క కుటుంబానికి స్వంత ఇల్లు నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసిందని,ఇళ్లు పూర్తయిన తర్వాత వచ్చిన మొదటి దీపావళి పండుగను లబ్ధిదారులు ఎంతో సంతోషంగా జరుపుకున్నారని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం బహదూర్ఖాన్ పేట్ మరియు దుబ్బపల్లి గ్రామాలలో నరేందర్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి దీపాలు వెలిగించి టపాకాయలు పేల్చి సంబరాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లు లేని ప్రతి కుటుంబానికి స్వంత ఇల్లు కట్టిస్తామని చెప్పి మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంజూరు చేయడం జరిగిందని నిర్మించుకున్న లబ్ధిదారులకు ఇది మొట్టమొదటి దీపావళి పండుగ అని లబ్ధిదారులు ఎంతో సంతోషంగా స్వంత ఇంటిలో దీపావళి పండుగ జరుపుకోవడం అందులో మేము భాగస్వాములం కావడం ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బహదూర్ఖాన్ పేట్ మరియు దుబ్బపల్లి సర్పంచులు గుర్రం సంధ్య తిరుపతిరెడ్డి,మోతె ప్రశాంత్ రెడ్డి,ఉప సర్పంచులు తప్పట్ల రమేష్, అలువాల శ్రీకాంత్,సెక్రటరీలు మహేందర్,సుజాత,లబ్ధిదారులు బుర్ర మానస అనిల్,మోతె వెన్నెల, సిరిగిరి స్వరూప,జూబ్లీనగర్,చామన్ పల్లి సర్పంచులు కమల్ గౌడ్, బోగొండ ఐలయ్యతో పాటు వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ద్వితీయ వార్షికోత్సవం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త

:సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను సోమవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండల పరిధిలో ఘనంగా నిర్వహించారు. కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆదేశాల మేరకు హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు తిరగమల్ల నాగార్జున ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో తూర్పాటి సునీత, తహశీల్దార్ (ఎంఆర్వో) జక్కని నరేందర్ సమక్షంలో నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ... గత రెండేళ్లుగా సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య కార్యక్రమాలు, సమాచార హక్కు చట్టం2005 పకడ్బందీ అమలు, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అవినీతి నిర్మూలన, అధికారుల జవాబుదారీతనం వంటి అంశాలపై సమీక్షి ంచారు. సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖిపల్లెకో ప్రతినిధి - ప్రతి గ్రామానికి ఒక ప్రతినిధిఖి కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీల ద్వారా ప్రజలకు సహా చట్టంపై అవగాహన కల్పించడం, స్థానిక సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడటమే తమ ప్రధాన లక్ష ్యమని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రం లాంటిదని, అవినీతి



రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ ఈ చట్టంపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో సంస్థను జాతీయ స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు మరింత బలోపేతం చేస్తూ, మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహిస్తామని వెల్లడించారు. రెండో వార్షికోత్స వం సందర్భంగా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్న అన్ని స్థాయిల నాయకులకు, సభ్యులకు నిర్వాహకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండ నరేందర్, హుజురాబాద్ మండల కన్వీనర్ పిట్ట శ్రీనివాస్, మానకొండూరు మండల అధ్యక్షుడు బల్ల నాగరాజు, సైదాపూర్ మండల అధ్యక్షుడు చింత కుమారస్వామి, కేశవపట్నం మండల అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, నాయకులు సురేష్, ఇల్లందుల రాజు, ఎర్ర రాజు, శ్రీధర్, సంపత్, శనిగరం రవీందర్, మాడుగుల రాజు, కృష్ణ, శ్రీనివాస్, రాజ్ కుమార్,

జమ్మికుంటలో గద్దర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు శ్రీకారం

ప్రజా యుద్ధనౌక ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి కావాలి

సన్నాహక సమావేశంలో వక్తల పిలుపు..

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆశయాలను భావితరాలకు అందించాలనే సంకల్పంతో జమ్మికుంటలో ఆయన విగ్రహ ప్రతిష్ఠాపనకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళా మండలి ఆధ్వర్యంలో ఆదివారం జమ్మికుంట పట్టణంలోని సహచర పిల్లల హాస్పిటల్ రెండో అంతస్తులో సన్నాహక సమావేశం నిర్వహించారు. ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామంచ భరత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గద్దర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. విగ్రహ స్థాపనకు అనువైన స్థలం ఎంపిక, అవసరమైన ఏర్పాట్లు, తదుపరి కార్యాచరణపై అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యులు మాట్లాడుతూ గద్దర్ కేవలం ప్రజా గాయకుడే కాకుండా అణగారిన వర్గాల గొంతుకగా, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. తన ఆటపాటలతో ప్రజల్లో చైతన్యం నింపుతూ, పేదలు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల సమస్యలను సమాజం దృష్టికి తీసుకెళ్లారని గుర్తుచేశారు. ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గద్దర్ సేవలను, ఆయన పోరాట స్ఫూర్తిని భావితరాలకు పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జమ్మికుంటలో గద్దర్ విగ్రహ ప్రతిష్ఠాపన చేపట్టడం ద్వారా ఆయన ఆశయాలు, ప్రజా పోరాట స్ఫూర్తిని చిరస్థాయిగా నిలిపే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం



చేసేందుకు ప్రజా సంఘాలు, కళాకారులు, సాహిత్య అభిమానులు, ప్రజాస్వామిక వాదులు, గద్దర్ అభిమానులు పార్టీలకతీతంగా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, తెలంగాణ వర్కర్స్ హమాలి యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం, బీఎస్పీ హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు అంబాల ప్రభాకర్ (ప్రభు), డీటీఎఫ్ నాయకులు ఆవాల నరహరి, వేణు, బీసీ సంఘం నాయకులు దెబ్బట రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాసాల రామస్వామి, బిఆర్ఎస్ నాయకురాలు ఆకినపల్లి శిరీష ప్రవీణ్, వల్లభాపూర్ సర్పంచ్ అందె కుమార్, ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మారముల్ల ఆనందం, కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ గొల్లపల్లి శ్రీకాంత్, చల్లూరు మాజీ ఎంపీటీసీ, ప్రముఖ కళాకారుడు తాండ్ర శంకర్, ప్రముఖ గాయకులు మిట్టపల్లి బాలు, మంద జగన్, దాసరపు సమ్మయ్య, దాసరపు రాజు, కాశి, శివకుమార్, సంపత్ కుమార్, పల్లవి స్టూడియో అధినేత మారముల్ల ప్రభు, కాంగ్రెస్ నాయకులు మారేపల్లి అజయ్, జర్నలిస్టులు కుమార్ యాదవ్, మహమ్మద్ నజీరుద్దీన్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఇల్లందకుంట, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పెద్ది కుమార్, గూడెపు సారంగపాణి, ఎక్కటి సంజీవరెడ్డి, అన్నం ప్రవీణ్, గొడుగు మానస, వంగ రామకృష్ణలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఇల్లందకుంట మండల ప్రజల పక్షాన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అనేక సంస్కరణలు తీసుకు వచ్చారని, గొప్ప గొప్ప పథకాలను ప్రవేశపెట్టారని, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, గృహ జ్యోతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, విద్యా రంగానికి పెద్ద పీట, అన్నీ వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందుతుంది అంటే ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యమని అన్నారు. ప్రజా సేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం వారు చేపట్టే కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షి స్తున్నామని చెప్పారు. ఆ భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ప్రజాసేవలో మరింత శక్తిని



ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ, ప్రజల అభిమానాన్ని సొంతం చేసుకున్న మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కల్లెం సత్యనారాయణ రెడ్డి, మర్రి రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది శివ కుమార్, మార్కెట్ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఆకినపల్లి వెంకటేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గూడెపు ఓదెలు, సర్పంచ్ ముస్కే రేణుకకుమార్, కన్నూరి ప్రవీణ్, గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లెల సందీప్, మర్రి వీరారెడ్డి, గురుకుంట్ల స్వామి, బండి మల్లయ్య, మిట్ట మోహనరావు, మ్యాదర తిరుపతి రెడ్డి , మూడెత్తుల మల్లేష్, మూడేళ్ల రమేష్, తోడేటి కిషన్, భోగం సారాం, ప్రకాష్ రెడ్డి, గుండారపు సాయి కుమార్, గోలి కిరణ్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, నాయకులు చిరంజీవి, పృథ్వీరాజు, మంకు ఐలయ్య, జలేందర్ రెడ్డి, రాజేందర్, రాజు, వంశీ, తిరుపతి, పలువురు పాల్గొన్నారు.

భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ ప్రభాతవార్త:

కార్తీకమాసం మొదటి సోమవారం కావడంతో వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది ఉదయం నుండే భక్తులు స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. వాటర్ షవర్ల కింద భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. కోడె మొక్కులు చెల్లించుకుని కుంకుమ పూజలో పాల్గొన్నారు. కార్తీక మాసం



సోమవారం కావడంతో ఆలయంలో మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలను వెలిగించారు. భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా ఆలయ ఈఓ రమాదేవి క్యూలైన్లను పరిశీలించారు. దాదాపు 40 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు.



ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 58 వ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యములో ఆదివారం ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు కేక్ కట్ చేసి స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు. అనంతరం రఘుపాల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమ ము,సామాజిక న్యాయం,రాష్ట్రాభివృద్ధి లక్ష ్యంగా పరిపాలన సాగిస్తున్నారని అన్నారు.ప్రజలకిచ్చిన హామీల అమలుకు ప్రాధాన్యతనిస్తూ పేదలు,మహిళలు,రైతులు,యువత సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వావినేల సత్యనారాయణ,జిల్లా కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,సీనియర్ నాయకులు గంగాడి రాజిరెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి,కొమ్మి డి రాకేష్ రెడ్డి,సాహెబ్ హుస్సేన్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్,సర్పంచులు మాదాజీ, అప్పాలతిరుమల శంకర్,రమ్యకృష్ణ అనిల్,శ్రీవేణి రాజు,శ్రీమతి కుమార్ ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు విజేందర్ డైరెక్టర్లు సునీల్,సతీష్,రషీద్,ధర్మ కర్త మధుకర్ రెడ్డి మాజీ సర్పంచులు చిన్నాల ఐలయ్య, కుమార్, సతీష్,ఎల్లారెడ్డి,మధుకర్ నేతలు మోటము శ్రీనివాస్, ఓరెమ్ శ్రీనివాస్,మండల గట్టయ్య,మిరియాల సమ్మిరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహ రహిత భారతదేశం పోస్టర్ ఆవిష్కరణ



...జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ ఎస్ ఆర్ డి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ సోషల్ ఆర్గనైజర్ గాజంగి వీరస్వామి ఆధ్వర్యంలో బాల్య వివాహ రహిత భారత దేశం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల జరిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో పద్మావతి,ముస్సి పల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి,డిప్యూటీ తహసీల్దార్ శంకర్, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 5 దరఖాస్తులు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజలు వివిధ సమస్యలపై ఐదు దరఖాస్తులు అందజేశారని హుజురాబాద్ ఎంపీడీవో తూర్పాటి సునీత అన్నారు. ఈ దరఖాస్తుల్లో ముస్సి పాలిటీకి సంబంధించినవి 02,హౌసింగ్ శాఖకు సంబంధించినవి 02,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కు సంబంధించినవి 01 దరఖాస్తు వచ్చాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ తహశీల్దార్ జక్కని నరేందర్, రాజయ్య, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త

క్రైస్తవ మహిళలపై దాడి అమానుషం

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

బాధితులకు అండగా ఉంటాం.. ఐపీఎఫ్ పెద్దపల్లి జిల్లా కమిటీ

గోదావరిఖని, ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని అల్మాస్‌గూడలో క్రైస్తవ మహిళలపై జరిగిన దాడి ఘటనను ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఐపీఎఫ్) పెద్దపల్లి జిల్లా తీవ్రంగా ఖండించింది. మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతూ మహిళలపై దాడులకు పాల్పడటం అమానుషమని పేర్కొంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను డిమాండ్ చేసింది.రామగుండం హౌసింగ్ బోర్డులోని సీయోన్ ప్రధాన మందిరంలో ఐపీఎఫ్ ఆధ్వర్యంలో పాస్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్మాస్‌గూడ ఘటనపై నాయకులు స్పందిస్తూ.. దాడికి గురైన క్రైస్తవ మహిళలకు తమ సంఘం అండగా ఉంటుందని, బాధితులకు న్యాయం జరిగే వరకు మద్దతు కొనసాగిస్తామని తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను, ప్రతి పౌరుడి వ్యక్తిగత గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎవరైనా



చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు ఫిర్యాదు చేయాలే తప్ప, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడులకు దిగడం సమర్థనీయం కాదని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో ఐపీఎఫ్ అధ్యక్షుడు ఎం. మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కె. దాస్, ప్రధాన కార్యదర్శి పి. డిలైట్ నతనియేల్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి జె. ప్రహర్షి, కోశాధికారి ఈ. థామస్‌బాబు, కార్యనిర్వాహక సభ్యులు ఎ. రవివర్మ, పి. ప్రసన్నకుమార్, ఎన్. ఎఫ్రాయిమ్, సీనియర్ దైవజనులు బి. రవిపాల్, ఎం. ఆనంద్‌బాబు, జి. జాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ లో రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు జన్మదిన వేడుకలు సింగిల్ విండో చైర్మన్ లోక జలపతి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి,మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయరమణా రావు కు జూలపల్లి మండలంతో విడదీయలేని అనుబంధం ఉందని పేర్కొన్నారు.1995 లో జూలుపల్లి మండలం నుంచి తొలిసారిగా జెడ్పిటిసిగా పోటీ చేసి విజయం సాధించన ఆయన,2009 లో తొలిసారిగా ఎమ్మెల్యేగా,2023 లో రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల ఆదరణ పొందారని తెలిపారు. జూలపల్లి మండల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న విజయరమణా రావు సెంట్రల్ లైటింగ్,హుస్సేన్ మియా వాగు పై వంతెన, గ్రామాల్లో బీటీ రోడ్లు,సిసి రోడ్లు,భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు.రైతుల సంక్షేమానికి కూడా ఎమ్మెల్యే ప్రాధాన్యతస్తున్నారని,ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గింజ కోత సమస్య లేకుండా కొనుగోళ్లు సాగుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని,పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణా రావు ప్రజా సేవలో



మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ లోక జలపతి రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మ పోచాలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్,బీసీ సెల్ మండల అధ్యక్షులు బండి స్వామి,వార్డు సభ్యులు ఎదుల్ల కనుకయ్య,సింగిల్ విండో డైరెక్టర్ లు సిరికొండ కొమురయ్య,ఇరుమళ్ళ రాములు,బుర్ర నర్సయ్య, పల్నాటి రవీందర్,కాచాపూర్ ఉప సర్పంచ్ దాడి మనోహర్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు కొప్పుల శ్రవణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు దేవేందర్ రెడ్డి,లింగయ్య గౌడ్,బొంగాని రమేష్,గౌస్ పాషా, కూసి రాజయ్య,చీదురు శ్రీనివాస్,ముమ్మడి రవి తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు, క్రీడా పోటీలతో...

ఘనంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు జన్మదిన వేడుకలు

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం.. అన్నదాన కార్యక్రమాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు జన్మదిన వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కాంగ్రెస్ నాయకుడు కర్రె నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజ్జన్న క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువజన నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అంతకుముందు పెద్దపల్లి జెండా చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భూతగడ్డ సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బస్టాండ్ వద్ద 3వ వార్డు కౌన్సిలర్ మొల్మూరి కమల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ సూడా చైర్మన్ కొమిటిరెడ్డి నరేందర్ రెడ్డి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, పట్టణ అధ్యక్షుడు భూతగడ్డ సంపత్, కౌన్సిలర్లు కొమ్ము సుధాకర్, మొల్మూరి కమల్, పూదరి మహేందర్, దొడ్డుపల్లి జగదీష్, మంథని నర్సింగ్, సింగిల్ విండో చైర్మన్లు, ముత్యాల నరేష్, పలువురు సర్పంచులు, నల్లగొండ కుమార్, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కట్కూరి సుధాకర్ రెడ్డి, కర్రె నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు బొంకూరి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.





గ్రామ పంచాయితి సిబ్బందికి దుస్తుల పంపిణి

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో సోమవారం గ్రామ పంచాయితి లో పని చేసే పారిశుధ్య కార్మికులకు దీపావళి పండగను పురస్కరించుకుని వారు రోజు వారీగా ధరించే డ్యూటీ దుస్తులను స్థానిక గ్రామ పంచాయతీ లో సర్పంచ్ తొగరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్మికులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జెల్ల కనకయ్య, వార్డు సభ్యులు తీగల అశోక్,పెసరు లచ్చయ్య,కల్లేపల్లి స్వామి,కళ్లెపెల్లి మహేందర్, నల్లల నరేష్,ఎండీ రఫీక్, సంకెండ్ల చెంద్రయ్య,ఎంపీడబ్ల్యూ వర్కర్స్ కల్లేపల్లి స్వామి, బొంకూరు లచ్చయ్య,కల్లేపల్లి లచ్చయ్య,పులిపాక శంకర్, కొక్కుల లక్ష్మిరాజ్యం, భద్రి లక్ష్మణ్,ఐల స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి చూపునిచ్చిన నేత్రదాత పనాస లింగయ్య



ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండల కేంద్రానికి చెందిన పనాస లింగయ్య మరణానంతరం ఆయన కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించి మానవత్వాన్ని చాటుకున్నారు. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు బోడకుంట మహేందర్, శంకర్ కు.అవగాహన కల్పించడంతో కుటుంబ సభ్యులు ముందుకొచ్చారు. వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ చందు సహకారంతో కార్నియాలను సేకరించి సికింద్రాబాద్ ఐ బ్యాంకుకు పంపించారు. ఈ నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు లభించనుంది.ఈ సందర్భంగా మృతుని భార్య సమ్మక్క, కుమారుడు కోడలు పనాస శ్రీనివాస్-శ్రీలత, కుమార్తెలు, అల్లుళ్లు ఎంబాడి సౌజన్య-రాజేష్, రామినేని లావణ్య-సంపత్ రాజులను సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ తదితర ప్రతినిధులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నాయకులు, ఓదెల గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రజావాణి అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా పరిష్కరించాలి

కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ ఆదేశం

ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రజల సమస్యలకు సకాలంలో పరిష్కారం చూపేందుకు ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా పాలకుర్తి మండలం పుట్నూర్ గ్రామానికి చెందిన మేరుగు లచ్చయ్య తనకు సంబంధించిన సర్వే నంబర్లు 316/ఈలో 26 గుంటలు, 430లో 6 గుంటలు, 434/ఏలో 6 గుంటల భూమిని పట్టాదారు పాసుపుస్తకంలో నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. దీనిపై పరిశీలన జరపాలని పాలకుర్తి తహసీల్దార్‌కు పంపించారు. ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన కర్రె భాగ్యలక్ష్మి తనకు గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల విద్యుత్ సబ్సిడీ వర్తించడం లేదని ఫిర్యాదు చేయగా, పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఓదెల ఎంపీడీవోకు సూచించారు. ఎలిగేడు మండలం లోకాపేట గ్రామానికి చెందిన పాపని అనూష తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించగా, పరిశీలన కోసం పీడీ హౌసింగ్‌కు పంపించారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, ఏ ఒక్క అర్జీని పెండింగ్‌లో ఉంచరాదని బి. ప్రకాష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ హెచ్. విభాగం పర్యవేక్షకులు ఈశ్వర్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఫుట్‌బాల్ పోటీలకు పెద్దపల్లి విద్యార్థి ఎంపిక

తెలంగాణ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనున్న ప్రవీణ్

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి పట్టణానికి చెందిన విద్యార్థి కె.ప్రవీణ్ కుమార్ జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో తెలంగాణ జట్టు తరఫున బరిలోకి దిగనున్నాడు. పాఠశాలల క్రీడా సమాఖ్య (ఎస్జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న అండర్14 బాలుర జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌కు ఇండియన్ మిషన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న ప్రవీణ్ ఎంపికయ్యాడు. అక్టోబర్ 29 నుంచి 31 వరకు మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరఫున పాల్గొన్న అతను ప్రతిభ కనబరిచాడు. ఈ ప్రదర్శన ఆధారంగా మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్‌లో నవంబర్ 12 నుంచి 17 వరకు జరగనున్న జాతీయ పోటీల్లో పాల్గొనే తెలంగాణ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ధనుంజయ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు జయరాజ్, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ప్రవీణ్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ పోటీల్లోనూ ప్రతిభ చాటి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

చొప్పదండి,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సింగిల్ విండో ఛైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ మే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ప్రజలకు సేవ చేస్తూ మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ వారికి చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల తరఫున ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ నిజానపురం చందు, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, కౌన్సిలర్లు గుర్రం సుజీత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, కనుమల్ల రాజశేఖర్, సర్పంచులు గన్ను శ్రీనివాస్ రెడ్డి, కాసు



వేణుగోపాల్ రాజు, పెద్దేల్లి సురేష్ నాయకులు వల్లాల కృష్ణహరి, మునిగాల చందు, నలిగంటి మల్లీశ్వరి, నెరువట్ల మల్లేశం, గాజంగి రాములు, కూకట్ల తిరుపతి, కేతిరెడ్డి మణి శంకర్ రెడ్డి, కొట్టె చందు, బుస్స భీమయ్య, ఎల్లాల సంతోష్ రెడ్డి, గడ మల్ల గంగారాం, ఈర్ల స్వామి, మచ్చ రమేష్, సత్తు శ్రీనివాస్, సోమిడి శ్రీనివాస్, పెద్ది రాజేందర్, ఉదారం వేణు, మహేషుని మల్లేశం, పత్తిపాక నరేశ్, గోస్కుల కొమురెల్లి, ఎం డి రజాక్, మావురపు మహేష్, నల్లాల అఖిల్, బండారి రాజేష్, యామ తిరుపతి, జక్కుల జనార్దన్, బడుగు నరే ష్, లింగంపల్లి శంకరయ్య, కొండా విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టులో సీఎం రేవంత్ రెడ్డి బర్త్ డే వేడుకలు

మల్యాల ,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మల్యాల మండలంలో ఘ నంగా నిర్వహించారు, ఈ సంద ర్భంగా మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో, ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనే య స్వామి వారి ఆలయంలో రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో రాష్ట్రం వ ఱింత అభివృద్ధిలో దూసుకెళ్లాలని అర్చనలు నిర్వహించారు, అనంతరం మల్యాల అంగడి బజార్ వద్ద బర్త్ డే కేకులు కత్తిరించి సంబరాలు నిర్వహిం చారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సర్పంచ్, ఉప సర్పంచులు, సింగిల్ విండో ఛైర్మన్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు,





తల్లిదండ్రుల జ్ఞాపకార్థం
నిత్యవసరాలు సరుకులు పంపిణీ....

రామడుగు, ప్రభాతవార్త : మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన బూత్కూరి మల్లయ్య, బూత్కూరి లక్ష్మణ్‌లు వారి తల్లిదండ్రులైన బూత్కూ రి దుర్గమ్మ దుర్గయ్యల జ్ఞాపకార్థం దీపావళి పండుగను పురస్కరిం చుకొని సోమవారం నాడు మండలంలోని వెలిచాల ప్రశాంత్ భవన్ అనాధా శ్రమం లోని పిల్లలకు బియ్యం పప్పులు నూనె అరటి పండ్లు మొదలగు నిత్య వసరాలు పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సముద్రాల శ్రీనివాస్, సంటి అంజయ్య, బూత్కూరి అంజయ్యలు పాల్గొన్నారు.

చందనోత్సవ ఆహ్వాన పత్రికలు అందజేత

మల్యాల, ప్రభాతవార్త; ప్రముఖ పుణ్యక్షేతం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఈనెల 15 నుండి 20 వరకు నిర్వహించే చందనోత్స వం,మహా సంప్రోక్షణ కార్యక్రమ్మాల పాల్గొనవలసిందిగా సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కొండగట్టు ఆల య ఈవో అంజన రెడ్డి, ఆలయ అర్చకులు, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ లను వారి క్యాంపు కార్యాలయాలలో వేర్వేరుగా కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు, 60 ఏళ్లకోసారి జరిగే అద్భుతమైన చందనోత్సవ మహా సంప్రోక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే కార్యక్రమాలను ఈ సందర్భంగా మంత్రులకు వివరించారు, కార్యక్రమంలో పలువురు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు,



చెత్తకుప్పలుగా
మారిన వైకుంఠధామాల దారులు..

పెద్దపల్లి బీ ఆర్ ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ ఆగ్రహం

వైకుంఠధామాల దుస్థితిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని వెల్లడి

పెద్దపల్లి, ప్రభాతవార్త: అంత్యక్రియల కోసం వచ్చే కుటుంబాలకు కనీస పరిశుభ్రత కూడా కల్పించలేని స్థితిలో పెద్దపల్లి పట్టణంలోని వైకుంఠధామాలు ఉన్నాయని బీ ఆర్ ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసిన ఈ ప్రదేశాలు ప్రస్తుతం నిర్వహణ లోపంతో నిర్లక్ష్యానికి గురయ్యాయని పేర్కొన్నారు. సోమవారం ఎల్లమ్మ చెరువు సమీపంలోని వైకుంఠధామాలను బీ ఆర్ ఎస్ పట్టణ శాఖ నాయకులతో కలిసి సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. అక్కడికి వెళ్లే మార్గాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, జంతు చర్మాలు, గాజు సీసాలు, మద్యం బాటిళ్లు, గృహ వ్యర్థాలు పేరుకుపోయాయని, పరిసరాల్లో దుర్వాసన వ్యాపిస్తోందని తెలిపారు. వైకుంఠధామాల ప్రాంగణంలో పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు, చెట్లు పెరిగి అపరిశుభ్రంగా తయారైందని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ స్మశానవాటికల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు దహన వేదికలు, నీటి సౌకర్యం, స్నానపు గదులు, మరుగుదొడ్లు, షెడ్లు, ప్రహరీ గోడలతో వైకుంఠధామాలను నిర్మించారని గుర్తుచేశారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బీ ఆర్ ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి మనోహర్ రెడ్డి కూడా పట్టణం, నియోజకవర్గంలో వాటి నిర్మాణం, అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. అయితే ప్రస్తుత పాలకులు వాటి నిర్వహణను పట్టించుకోకపోవడం వల్ల ప్రజాధనంతో నిర్మించిన సదుపాయాలు నిరుపయోగంగా మారుతున్నాయని విమర్శించారు. రంగంపల్లి నూతన కోర్టు ఎదురుగా ఉన్న వైకుంఠధామంలో కొత్తగా ఏర్పాటు చేసిన గేటుకు సంబంధించిన చిన్న గేటు వెల్డింగ్ టాకాలు ఊడిపోయాయని, గతంలో ప్రహరీ గోడ నిర్మాణ నాణ్యతపై కూడా పత్రికల్లో కథనాలు వచ్చాయని వివరించారు. ఒక గోడ పక్కనే మరో గోడ నిర్మించడం వల్ల మున్సిపాలిటీకి అదనపు ఖర్చు జరిగిందని ఆరోపిస్తూ, సంబంధిత పనుల బిల్లులు, నాణ్యతపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దుఃఖంలో ఉన్న కుటుంబాలు అంతిమ సంస్కారాల సమయంలో చెత్తచెదారం, దుర్వాసనతో ఇబ్బందులు పడకుండా తక్షణమే పరిసరాలను శుభ్రం చేయాలని, రహదారులపై చెత్త తొలగించి, ప్రాంగణంలోని మొక్కలను తొలగించి మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ సమస్యలపై ఫొటో ఆధారాలతో త్వరలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఉప్పు రాజ్ కుమార్ వెల్లడించారు. వైకుంఠధామాల పరిరక్షణ మున్సిపల్ అధికారులు, ప్రస్తుత పాలకవర్గం బాధ్యత అని స్పష్టం చేశారు. ఆయన ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, మాజీ కౌన్సిలర్ పూదరి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ వైద శ్రీనివాస్, బీ ఆర్ ఎస్ నాయకులు పల్లె మధు, దాసరి శ్రీనివాస్, అజార్, ప్రేమ్ కుమార్, జక్కుల శ్రీకాంత్, కుక్క మనోజ్, పిట్టల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



చొప్పదండి వార్త



ఇందిరమ్మ ఇళ్ల లో దీపావళి సంబరాలు

చొప్పదండి,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయా ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల యజమానులతో కలిసి దీపావళి ఉత్సవాలు నిర్వహించా లని, పండుగ వాతావరణం అందించాలని ఆదేశాల మేరకు చొప్పదండి పట్టణంలోని 12వ వార్డు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు జాడి మీనా నూతన గృహంలో దీపావళి సంబరాలు కౌన్సిలర్ ముద్దం రాజేశ్వరి తిరుపతి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ యుద్ధం రాజేశ్వరి తిరుపతి. వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

పార్టీ గడ్డుకాలంలో నిస్వార్థంగా పని చేశా

మార్కెట్ చైర్మన్ పదవి ఇవ్వాలి

మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి



చొప్పదండి,ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ కి కార్యకర్తలు, నాయకులు కరువైన గడ్డు కాలములో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకొని 8సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ కోసం నిస్వార్థంగా కృషి చేస్తూ, టిఆర్ ఎస్ ప్రభుత్వం పై అప్పటి ఎమ్మెల్యే లు చేపట్టిన ప్రజా వ్యతిరేక పథకాల పై ఎన్నో పోరాటాలు చేసి పార్టీ నాయ కుల జయంతులు, వర్ధంతిలు చేసి వ్యక్తిగత సమయం పరంగా, ఆర్థిక పరంగా పార్టీకి కేటాయించి పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు, ఎమ్మెల్యే గా మీ గెలుపు కొరకు ప్రతి క్షణం చొప్పదండి కాంగ్రెస్ పార్టీ ఉనికి కాపాడిన నాకు చొప్పదండి మార్కెట్ చైర్మన్ పదవి ఇచ్చి న్యాయం చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంని ప్రజా ముఖంగా విన్నవించు కుంటున్నానని తిరుపతి తెలిపారు. నిజాయితీగా పార్టీ కొరకు, మీ కొరకు కష్టపడే వారికి న్యాయం చేయాలని మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను కోరారు. నాకు మార్కెట్ చైర్మన్ పదవి కేటాయిస్తే నాకు వచ్చే గౌరవ వేతనం పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం కేటాయిస్తానని తిరుపతి పేర్కొన్నారు.

యాదవులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త: సమాజంలో చైతన్యవంతులుగా కొనసాగుతున్న యాదవులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని చొప్ప దండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. చొప్పదండి మండల పరిధి లోని భూపాలపట్నం గ్రామంలోని గొల్లపల్లె లో యాదవుల కమ్యూనిటీ హాల్ కోసం ఐదు లక్షల రూపాయల ప్రొసీడింగ్ ఎమ్మెల్యే మేడిపల్లి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడితే బలమైన సామాజిక వర్గం యాదవులు భవిష్యత్తులో అత్యున్నత స్థానంలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సింగిల్ విండో ఛైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, చొప్పదండి ఛైర్ పర్సన్ వడ్నూరి సరితా శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు మునిగాలవిజయలక్ష్మి చందు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మునిగాల సుధాకర్, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా సభ్యులు దాడి సదయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.



మహిళా సంఘాల ఆత్మగౌరవానికి పక్కాభవనాలు

నవంబర్ 19 నా ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభం

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి / ప్రభాతవార్త



మహిళా సంఘాల ఆత్మగౌరవానికి పక్కా భవనాలను నిర్మాణం చేపడుతున్నామని. నవంబర్ 19 నా ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభం చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో త్రివేణి, గాయత్రి మహిళా వీవో సంఘాలకు నూతన భవనాల నిర్మాణం కోసం సోమవారం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు ఆత్మగౌరవంతో ముందుకు సాగాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గతంలో మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు అందించిన కాంగ్రెస్ ప్రభుత్వం, అనంతరం వడ్డీలేని రుణాల విధానాన్ని తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు రూ.67 వేల కోట్ల ఆర్థిక సహాయం అందించే దిశగా చర్యలు చేపట్టిందని తెలిపారు. ఒక్కో సంఘానికి రూ.20 లక్షల వరకు రుణాలు పొందే అవకాశం కల్పిస్తూ మహిళలపై నమ్మకంతో ఎలాంటి పూచీకత్తులు లేకుండా బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నట్లు వివరించారు.మహిళా సంఘాలకు కేవలం ఆర్థిక సహాయమే కాకుండా శాశ్వత భవనాలు, బస్సులు, పెట్రోల్ పంపులు. సోలార్ పవర్ ప్లాంట్ల ద్వారా ఆదాయ మార్గాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి, తమ సమస్యలను చర్చించుకోవడానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవడానికి ఈ భవనాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. జోగాపూర్ గ్రామంలో రెండు మహిళా సంఘాలకు భవనాలు మంజూరు కావడం సంతోషకరమని, ఐదు నెలల్లో నిర్మాణాలు పూర్తి చేసి మహిళలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.జోగాపూర్ గ్రామంలో సుమారు 53 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. పేద కుటుంబాలు సొంతింటి కలను సాకారం చేసుకోవాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. దీపావళి పండుగను కొత్తగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లలో జరుపుకుంటున్న లబ్ధిదారుల ఆనందం, వారి కళ్లలో కనిపించిన సంతోషం ప్రభుత్వానికి ఎంతో సంతృప్తినిచ్చిందని అన్నారు. ఈ నెల 19 నుంచి ప్రతి కుటుంబానికి భరోసా కల్పించే విధంగా ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. భూమి ఉన్న రైతులకు మాత్రమే కాకుండా భూమిలేని పేద కుటుంబాలకు కూడా భీమా భరోసా కల్పించాలనే ఉద్దేశంతో రేషన్ కార్డును ప్రాతిపదికగా తీసుకొని ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించి అర్హులైన కుటుంబాలను పథకంలో చేర్చనున్నట్లు చెప్పారు.గత ప్రభుత్వాలు రాష్ట్రంపై భారీగా అప్పుల భారం మోపినప్పటికీ, ఆర్థిక పరిస్థితులను అధిగమిస్తూ గతంలో అమలులో ఉన్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలను ప్రజలకు అందిస్తున్నామని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. పేదలు, రైతులు, మహిళలు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.జోగాపూర్ గ్రామంతో తనకు విడదీయలేని అనుబంధం ఉందని, గతంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీగా, దేవస్థానం చైర్మన్‌గా పనిచేసిన అనుభవంతో గ్రామ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉన్నానని తెలిపారు. గ్రామంలో దేవాలయాలు, పాఠశాలలు, సీసీ రోడ్లు, కుల సంఘ భవనాలు, మంచినీటి సౌకర్యాలు వంటి అనేక అభివృద్ధి పనులకు గతంలో నిధులు మంజూరు చేయించామని, భవిష్యత్తులోనూ గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సహజన్. రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి. సింగిల్ విండో చైర్మన్లు గసికంటి ప్రభాకర్. ఎగోలపు శ్రీనివాస్ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మర్రిపల్లి అభివృద్ధికి అడ్డంకులొద్దు

పేదలకు ఇందిరమ్మ ఇళ్లు.. రైతులకు అండగా ప్రభుత్వంగోశాల

భూముల సమస్యను పరిష్కరిస్తా:

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త



వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో గ్రామదర్శిని సమైక్య సంఘం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, గోశాల నిర్మాణానికి సంబంధించిన భూముల వివాదం, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆయన మాట్లాడారు.గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు కొందరు అడ్డంకులు సృష్టించడం సరైన పద్ధతి కాదని అన్నారు. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైతే మరో కాంట్రాక్టర్‌తోనైనా పనులు చేయిస్తానని స్పష్టం చేశారు. ఇప్పటికే కేటాయించిన నిధులతో పనులు ప్రారంభించాలని, నిధులు సరిపోకపోతే అదనంగా సమకూర్చే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు.గోశాల నిర్మాణం కోసం సేకరించిన ఆరు ఎకరాల భూమి విషయంలో నలుగురు రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తన దృష్టికి వచ్చిందని తెలిపారు. పేద రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వనని, భూముల అసలు హక్కుదారులను గుర్తించి న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. అవసరమైతే గ్రామసభ నిర్వహించి భూముల వివరాలను బహిరంగంగా పరిశీలిద్దామని సూచించారు. అదేవిధంగా రైతు విజ్ఞాన కేంద్రానికి సంబంధించిన భూముల విషయంలోనూ పేద రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు...ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు..రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని ఆది శ్రీనివాస్ తెలిపారు. గతంలో పదేళ్ల పాటు డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం ఎదురుచూసిన పేదల సొంతింటి కలను నెరవేర్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి విడతల వారీగా రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వివరించారు.ఇప్పటికే ఇళ్లు మంజూరైన వారితో పాటు ఇంకా ఇళ్లు రాని అర్హులను కూడా గుర్తించి రాబోయే రోజుల్లో ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కులం, మతం, పార్టీ అనే తేడా లేకుండా గూడు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించి, ఇళ్లు నిర్మించుకునే అవకాశం కల్పించే దిశగా కూడా ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు...రైతు సంక్షేమానికి పెద్దపీట..రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం అందిస్తూ రైతాంగానికి అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, గత ప్రభుత్వాల నుంచి వచ్చిన అప్పుల భారం ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి విషయంలో భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు... ఒంటరి మహిళలు, వితంతువులు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అర్హులకు పెన్షన్లు అందించే అంశంపై ప్రభుత్వం దృష్టి సారించిందని పేర్కొన్నారు. వృద్ధాప్య పెన్షన్ల అమలుకు కూడా కృషి చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని, ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధి అందరి బాధ్యత అని, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాస్య ప్రణీత్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, ఆత్మ కమిటీ చైర్మన్ ముకుంద రెడ్డి, రూరల్ అధ్యక్షులు కరుణాకర్, సురేష్, పరశురాములు, ఎల్ల గౌడ్, రాజు తదితర సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జూదం ఆడుతున్న వ్యక్తులు అరెస్ట్

రుద్రంగి ప్రభాత వార్త



:జూదం ఆడుతూ తోమ్మిది మంది పోలీసులకు పట్టుబడిన సంఘటన రుద్రంగి మండలకేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ మోతీరామ్ ఇచ్చిన సమాచారం మేరకు రుద్రంగి గ్రామంలో జూదం ఆడుతున్న 9 మంది అరెస్ట్ వారిపై కేసు నమోదు చేసామని, మధ్యాహ్న సమయంలో గ్రామంలోని ఓ ఇంటిలో కొంతమంది జూదం ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం తన సిబ్బందితో కలిసి అట్టి ఇంట్లోకి వెళ్లి తనిఖీ చేయగా అక్కడ 9 మంది వ్యక్తులు జూదం ఆడుతున్నారని, వెంటనే వారిని పట్టుకుని వారి వద్ద నుంచి ఒక లక్ష నలుపై నాలుగు వేల ఐదు వందల ఇరువై రూపాయల నగదు, తొమ్మిది సెల్ ఫోన్లు, జూద ఆటకు సంబంధించిన సామాగ్రిని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసామని ఎస్ఐ అన్నారు. ఇక ముమదు ఎవరైనా రుద్రంగి మండల పరిధిలో జూదం ఆడితే సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, జూదం వాడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మోతి రామ్ హెచ్చరించారు.

వేములవాడ వార్త

చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం ని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

బోయిన్ పల్లి ప్రభాత వార్త



..చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం ను విలాసాగర్ పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ సందర్భంగా సాంస్కృతిక కళాసారథి రాజన్న జిల్లా అధ్యక్షులు పొత్తూరి రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై ప్రత్యేక గీతాన్ని రూపొందించే అంశంపై చర్చించారు,ఆయన ప్రజాసేవ, నాయకత్వ లక్షణాలను ప్రతిబింబించేలా త్వరలో ప్రత్యేక గీతాన్ని రూపొందించనున్నట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సాంస్కృతిక కళాసారథి అధ్యక్షులు పొత్తూరి రాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల ప్రశాంత్ కుమార్,బోయినపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కళ్లేపెల్లి సతీష్,రిపోర్టర్ దొబ్బల రాజేంద్రప్రసాద్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాగరం కనకయ్య,జూలపెల్లి సంపత్ రావు,పరపెల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మ దిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మన బోయిన సువీన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారని భవిష్యత్తులో మరిన్ని శిఖరాలను అందుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కూస రవీందర్,పులి లక్ష్మీపతి గౌడ్,వన్నెల రమణారెడ్డి ,ఏనుగుల కనకయ్య, జంగం అంజయ్య, బోయిన్ ఎల్లేష్,నల్ల మోహన్,నిమ్మ వినోద్ రెడ్డి,వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్గల్ గ్రామంలో భూ రీసర్వే



చందుర్తి: ప్రభాతవార్త

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో భూ రీసర్వే కార్యక్రమాన్ని చందుర్తి తహసిల్దార్ భూపతి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తాహా సిల్దార్ మాట్లాడుతూ భూ రీసర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. గ్రామంలో ఇప్పటివరకు 624 ఎకరాల భూమికి హద్దులు నిర్దేశించినట్లు తెలిపారు. ఇంకా 2439 ఎకరాల భూమికి సర్వే చేయవలసి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ మహేందర్. జీపీఓ మాధవి. సర్వేయర్ చామంతి. రెవిన్యూ సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంట్లో దీపావళి పండుగ వేడుకలు

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని వరద వెల్లి గ్రామంలో దీపావళి పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్ చల్ల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ లబ్ధిదారులైన మహిళ ఇంట్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరుణ్ వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్ వార్డు సభ్యులు బుర్ర శేఖర్ గౌడ్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రదీప్ కుమార్ గుట్ల వెంకటేశం ఈడు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్లు లైవ్ సర్టిఫికెట్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

జిఎంలు, కమిషనర్

రామగిరి ప్రభాతవార్త

ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్లు లైవ్ సర్టిఫికెట్ సమర్పించుట కొరకు ఏర్పాటుచేసిన క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు,రామగుండం3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ యం.రామ్మోహన్, సీఎంపిఎఫ్ కమిషనర్ డాక్టర్ కె.గోవర్ధన్ లు అన్నారు.సోమవారం సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో పెన్షనర్స్ లైవ్ సర్టిఫికెట్ సమర్పించుట కొరకు, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, గోదావరిఖని శాఖ, సింగరేణి రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహించనున్న డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్5.0 శిబిరాన్ని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, రామగుండం3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ యం.రామ్మోహన్, సీఎంపిఎఫ్ కమిషనర్ డాక్టర్ కె.గోవర్ధన్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో లైవ్ సర్టిఫికెట్ ను సమర్పించాలని, దానిని మరింత సులభతరం చేయాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, సింగరేణి సంస్థ వారు సంయుక్తంగా కలిసి



పెన్షనర్స్ లైవ్ సర్టిఫికెట్ సమర్పించడానికి రెండు రోజులపాటు ఈ క్యాంపును పెట్టడం జరిగిందని, లైవ్ సర్టిఫికెట్ ను మొబైల్ ఉమంగ్ (గీలీతివిబి) అనే యాప్ ద్వారా చేసుకొనుటకు అవకాశం కలదని, ఉద్యోగ విరమణ పొంది పరిసర ప్రాంతాల్లో ఉన్న ఉద్యోగులు ఎవరైనా ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ క్యాంపు మంగవారం కూడా ఇక్కడ కొనసాగించడం జరుగుతుందని ఇట్టి సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు .ఈకార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలనాయకులు ,యం.రామచంద్ర రెడ్డి , కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, పర్సనల్ విభాగాధిపతి యండి.ఆసిఫ్, తోపాటు ఇతర అధికారులు, సీఎంపిఎఫ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ హితంగా అభిమానండ్రై ఫ్లవర్స్‌తో సీఎం రేవంత్ రెడ్డి అద్భుత చిత్రపటం

రామగిరి ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా సెంటినరీ కాలనీలోని రామగిరి ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు వినూత్న రీతిలో తమ అభిమానాన్ని చాటుకున్నారు.పర్యావరణానికి ఎలాంటి హాని కలగని విధంగా, సహసిద్ధమైన ఎండిన పూలు, ఆకులు (డ్రై ఫ్లవర్స్) ఉపయోగించి సీఎం రేవంత్ రెడ్డి ఆకర్షణీయమైన చిత్రపటాన్నిరూపొందించారుకళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రణీత్ కుమార్ ప్రత్యేక ప్రోత్సాహం, మార్గదర్శకత్వంలో ఈ



కళాశాల విద్యార్థులు తరచూ ఉద్యానవన ఉత్పత్తులతో విభిన్నమైన కళాకృతులను రూపొందిస్తూ తమ సృజనాత్మకతను కనబరుస్తున్నారు. ఇందులో భాగంగానే తాజాగా ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా రసాయన రంగులు, ప్లాస్టిక్ వంటివి ఏమాత్రం వాడకుండా.. పూర్తిగా పర్యావరణ హితమైన డ్రైఫ్లవర్స్‌తో ఈ అద్భుతమైన పోర్ట్రెయిట్‌ను తీర్చిదిద్దారు.సహవనరులను ఉపయోగించి ఇంత అందంగాచిత్రపటాన్ని రూపొందించిన విద్యార్థుల పనితీరును, వారి కళాత్మక ఆలోచనలను కళాశాల అధ్యాపక బృందం, స్థానికులు అభినందిస్తున్నారు.

దళిత సర్పంచ్ కుటుంబంపై దుర్భాషలను సహించేది లేదు

మాదిగ మహా శక్తి కోర్ కమిటీ సభ్యులు అసంపల్లి వాసు

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని మండల పరిధిలోని పుట్టపాక గ్రామానికి చెందిన సర్పంచ్ కన్నూరి రాజబాబు, ఆయన కుటుంబ సభ్యులపై నగరంపల్లి ఉపసర్పంచ్ పోరెడ్డి తిరుపతి రెడ్డి దుర్భాషలాడి, కులం పేరుతో అనుచిత వ్యాఖ్యలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ పుట్టపాక ప్రధాన రహదారిపై సోమవారం నిరసనకారులు భారీ రాస్తారోకో నిర్వహించారు. ఇదే క్రమంలో బాధిత కుటుంబాన్ని మాదిగ మహా శక్తి కోర్ కమిటీ సభ్యులు, న్యాయవాదులు, దళిత సంఘాల నాయకులు పరామర్శించి, వారికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా మాదిగ మహా శక్తి కోర్ కమిటీ సభ్యులు అసంపల్లి శ్రీనివాస్ వాసు మాట్లాడుతూ పుట్టపాక గ్రామానికి చెందిన కన్నూరి అభిరామ్ విద్యాధర్ ఆదివారం సాయంత్రం మంథని పట్టణం నుంచి బైక్ పై వస్తున్న క్రమంలో, పోరెడ్డి తిరుపతి రెడ్డి, వీరారెడ్డి, కన్నూరి తిరుపతి ప్రయాణిస్తున్న కారుతో ప్రమాదకరంగా ఢీకొట్టే ప్రయత్నం చేశారని తెలిపారు. ఈ విషయమై తమ బంధువైన కన్నూరి తిరుపతిని పుట్టపాకలో "ఎందుకు ఇలా ప్రమాదానికి గురిచేస్తున్నారు?" అని ప్రశ్నించగా, పోరెడ్డి తిరుపతి రెడ్డి ఫోన్ లాక్కుని విచక్షణారహితంగా కులం పేరుతో కుటుంబ సభ్యులతో కలిపి తీవ్రంగా దూషించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు.అనంతరం సీనియర్ న్యాయవాదులు బూడిద మల్లేష్, పెద్దెల్లి ప్రకాష్ మాట్లాడుతూ గతంలో రౌడీషీట్ కలిగి ఉన్న తిరుపతి రెడ్డిపై పోలీస్ శాఖ వెంటనే స్పందించి 24 గంటల్లోగా చట్టపరంగా అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బాధితునికి మద్దతుగా న్యాయవాదులు, ప్రజా ప్రతినిధులు



తరలివచ్చినట్లు తెలిపారు. మాదిగ సామాజిక వర్గాన్ని భయభ్రాంతులకు గురిచేసే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశంలో పౌరులందరికీ సమాన హక్కులు ఇచ్చినప్పటికీ, ఇప్పటికీ కుల వివక్ష ఇంకా కొనసాగుతుందని అవేదన వ్యక్తం చేశారు. ఎంతటి శక్తులైనా చట్టం ముందు సమానమేనని స్పష్టం చేశారు. స్థానిక రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ వెంటనే జోక్యం చేసుకుని పోలీస్ శాఖకు తగిన ఆదేశాలు ఇవ్వాలని, ఘటనకు కారకులైనా వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీతో పాటు హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని, లేనిపక్షంలో ముఖ్యమంత్రి, గవర్నర్‌లకు ఫిర్యాదు చేయడంతో పాటు నియోజకవర్గవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాదిగ మహా శక్తి కోర్ కమిటీ నాయకులు అసంపల్లి శ్రీనివాస్, వాసు, సీనియర్ న్యాయవాదులు బూడిద మల్లేష్, పెద్దెల్లి ప్రకాష్, అడ్వకేట్ అడ్వైసర్ అసంపల్లి రవి, అడ్వకేట్ ఇరుగురాల సంతోష్, గడ్డం సునీల్ కుమార్, సీనియర్ దళిత నాయకులు, రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ బూడిద రాజన్న, ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

లక్కారం శివారులో పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

అదుపులోకి నలుగురు, రూ.26,250 నగదు, 4 సెల్‌ఫోన్ల స్వాధీనం

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధి లక్కారం గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్, ముత్తారం పోలీసులు సంయుక్తంగా దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకోగా, మరో ముగ్గురు పరారయ్యారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్కారం శివారులో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో ఆదివారం రాత్రి నార్కోటిక్ టీమ్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఏసీపీ నేతృత్వంలో ఈ దాడులు నిర్వహించారు. ఎస్ ఐ దీకొండ రమేష్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, ముత్తారం



పోలీసులతో కలిసి ఈ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతూ పట్టుబడిన కెకర్ల రమణ, గారెపల్లి ప్రశాంత్, ఉదరి మహేందర్, ఉదరి నరేష్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.26,250 నగదు, 4 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్నవారిలో రెండ్ల రాజేందర్, సంపత్, మంథని రవి ఉన్నారు. పట్టుబడిన నలుగురితో పాటు స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లను తదుపరి చట్టపరమైన చర్యల కోసం ముత్తారం పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. పేకాట, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

ఈనెల 15న, దేవంపల్లి గురుకులంలో జిల్లాస్థాయి క్రీడా పోటీలు.

. మానకొండూర్, ప్రభాతవార్త:

తెలంగాణ సాంఘిక సంక్షేమ దేవంపల్లి గురుకుల పాఠశాలలో ఈనెల 15న ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి బాల్ బ్యాట్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ డి. దుర్గయ్య సోమవారం తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలోని బాలుర, బాలికలు అండర్ 19 విభాగంలో బాల్ బ్యాట్మింటన్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన వారై, జన్మదిన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్ తీసుకొని రాగలరని తెలిపారు. అలాగే జనవరి 2007 సంవత్సరం తర్వాత జన్మించినవారు మాత్రమే ఈ పోటీలో పాల్గొన్నాలని తెలిపారు. వివరాల కోసం శివ ప్రసాద్ (దేవంపల్లి పీఈటి, 9573383396) సంప్రదించాలని కోరారు.



కార్మికుల పై అదనపు పని భారం తగ్గించాలని వినతి

మంథని ప్రభాతవార్త:



ఆర్టీసీ కార్మికుల పైన అదనపు పని భారం తగ్గించాలని, డ్రైవర్లు, కండక్టర్ల ఆరోగ్య ని కాపాడాలని తెలంగాణ ఆర్టీసీ వర్కర్ యూనియన్ కార్మికులు కలిసి డిపో మేనేజర్ జ్ఞానేశ్వర్ కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఇటీవల సవరించిన సర్వీస్ రూట్లో సుమారు 50 కిలోమీటర్ల మేర అదనపు పనిభారం డ్రైవర్లు కండక్టర్లపై పడుతుందని యూనియన్ పేర్కొంది. అదనపు పని భారం వలన తీవ్ర అలసట, అనారోగ్యపు సమస్యలు తలెత్తుతాయని కార్మికులు పేర్కొన్నారు. వెంటనే యాజమాన్యం స్పందించి అదనపు పనిభారం నుండి కార్మికులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఎంయూ అధ్యక్షులు ఖాదర్, టిఎంయూ డిపో కార్యదర్శి వేల్పుల చంద్రమౌళి, గౌరవ అధ్యక్షులు ఐలి ప్రసాద్, టిఎంయూ సభ్యులు, తోటి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హైవే లో కోల్పోయిన భూమికి నష్టపరిహారం చెల్లించాలి ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన రైతులు

రామగిరి ప్రభాతవార్త



నేషనల్ హైవే లో కోల్పోయిన భూమికి నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఎంపీడీవో శైలజ రాణి కి రైతులు వినతిపత్రం అందజేశారు. రామగిరి మండలంబేగంపేట రెవెన్యూ శివారులో గల సర్వే నెం. 118/2 లో ఉన్న మైదం లలితమ్మ పేరుపై 1 10 గుంటలు కలదు. ఇందులో నుండి 011 గుంటవ్యవసాయ భూమి నేషనల్ హైవే రోడ్డు కొరకు కోల్పోవడం జరిగింది. అలాగే మైదం విమలా దేవీ, బేగంపేట రెవెన్యూ శివారులో సర్వే నెంబర్ 118/4 లో ఉన్న మొత్తం 103 గుంటలు కలదు. ఇందులో నుండి 010 గుంటల వ్యవసాయ భూమి నేషనల్ హైవే రోడ్డు కొరకు కోల్పోవడం జరిగింది. ఇరువురు రైతుల భూములను నేషనల్ హైవే వారు రోడ్డు విస్తరణ కొరకు మొత్తం 021 గుంటల వ్యవసాయ భూములను తీసుకోవడం జరిగింది.కానీ మాకు ఇప్పటి వరకు భూ నష్ట పరిహారం చెల్లించా లేదని ఇట్టి భూములను గతంలో సర్వే చేసినప్పుడు ఒరై కు సంబందించిన భూమి అని రాయడం జరిగిందని,పై సర్వే నెం.లు రెండు మా యొక్క స్వంత స్వాధీనత హక్కులు గల పట్టాలు కలిగి ఉన్న వ్యవసాయ భూములనీ ఇట్టి భూముల నుండి చిన్న కాలువ ద్వారా సాగునీరు వెళ్లేదని, ఈ భూమికి సంబంధించిన పట్టా మరియు పహానిలు సమర్పించడం జరిగిందన్నారు.ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు స్పందించి త్వరగా భూ నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఈ వినతి పత్రంలో పేర్కొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు.



తిమ్మాపూర్, ప్రభాత వార్త

:కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వైభవంగా నిర్వహించారు. నాయకులు కార్యకర్తలు పుష్పాగుచ్చాలు, మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్,ఆలుగునూర్ ఎనిమిదవ డివిజన్ కార్పొరేటర్ కాల్వ మల్లేశం,సల్ల మహేందర్,పాశం అశోక్ రెడ్డి, రెడ్డి తిరుపతి రెడ్డి, సర్పంచ్ ఎలుక ఆంజనేయులు, ఉప సర్పంచ్ ఓదెలు,మాతంగి లక్ష్మణ్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

నిరుపేదల ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు

సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకుల వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పెగడపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంట్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారుల కుటుంబంతో కలిసి దీపావళి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారుడు మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో, స్థానిక సర్పంచ్ ఓరుగల అరుణ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకుల తోడ్పాటుతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్నామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి సంబంధించిన బిల్లులన్నీ ఎలాంటి పెండింగ్ లేకుండా అందాయని, సొంత ఇంట్లో దీపావళి పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో నిరుపేదల సంక్షేమం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ



చైర్మన్ బుర్ర రాములు గౌడ్, వైస్ చైర్మన్ సత్తిరెడ్డి, డైరెక్టర్లు విజయభాస్కర్, కిషన్, అంజయ్య, మల్లయ్య, శ్రీనివాస్ గౌడ్, గంగరాజం, సర్పంచులు బలరాం రెడ్డి, రమేష్ నాయక్, రాకేష్, గోపాల్, లక్ష్మణ్ కుమార్, ఉప సర్పంచులు శ్యాంసుందర్ రెడ్డి, రాజేందర్, మండల నాయకులు బండారి శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి, ఇస్లావత్ రవి నాయక్, తడగొండ రాజు, పూసాల తిరుపతి, మూల రామ్ రెడ్డి, గోగూరి సతీష్ రెడ్డి, తడగొండ తిరుపతి, ధనియాల సురేష్, ఎలగొండ కృష్ణ, హరి, కురిక్యాల హనుమాన్, శేఖర్, పన్నాటి నవీన్ కుమార్, నీరటి రాజ్ కుమార్, దీకొండ మహేందర్, రాజేందర్, మారుతి, రాములు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు తీర్చండి

బీటు కోసం 40 ఎకరాల స్థలం కేటాయించండి

శాశ్వత ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయండి

జిల్లా కలెక్టర్ కు ప్రజా వాణిలో విజ్ఞప్తి చేసిన చుక్క గంగారెడ్డి

బుగ్గారం ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ రైతుల ధాన్యం కొనుగోలు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సామాజిక హక్కుల కార్యకర్త, గ్రామ అభివృద్ధి కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు.సోమవారం ఆయన జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఎన్.ప్రసూనాంకు విజ్ఞాపన పత్రం అందజేశారు. అలాగే బుగ్గారం మండల తహసీల్దార్ కు కూడా విజ్ఞాపన పత్రాలను అందజేశారు.ప్రతి ఏటా వరి పంట కోతల సమయంలో ధాన్యం విక్రయించేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, స్థానికంగా కొనుగోలు కేంద్రం సరిగా లేకపోవడంతో అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని చుక్క గంగారెడ్డి



ఆవేదన చెందారు.ఈ నేపథ్యంలో బుగ్గారం ఊరగట్టూ శివారులో కనీసం 40 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని రైతుల కోసం కేటాయించి, వెంటనే చదును చేయించాలని కోరారు. ధాన్యం కొనుగోలు, ధాన్యాన్ని ఆరబెట్టడం, నిల్వ చేయడం, రవాణాకు అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు పక్కా రోడ్డు నిర్మించి, శాశ్వత ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యపై గతంలో మంత్రి, జిల్లా కలెక్టర్, మండల తహసీల్దార్లకు పలుమార్లు వినతిపత్రాలు అందించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత వరి కోతల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకునే విధంగా తగు ఆదేశాలు జారీ చేయాలని చుక్క గంగారెడ్డి జగిత్యాల జిల్లా కలెక్టర్ కు, బుగ్గారం మండల తహసీల్దార్ కు సమర్పించిన వినతిపత్రాలలో కోరారు.

ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి ఇంటా దీపావళి వెలుగులు

దశాబ్ద కాలం నిరీక్షణకు తెర.

. పేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాం

రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి, నవంబర్ 8 (ప్రభాతవార్త)

:సొంతింటి కల ప్రతి పేద కుటుంబానికి జీవితకాల స్వప్నమని, దశాబ్ద కాలంగా సొంత గూడు కోసం ఎదురుచూస్తున్న నిరుపేదల కలను ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సాకారం చేస్తోందని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరడం కంటే గొప్ప పండుగ మరొకటి లేదని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో వారి జీవితాల్లో ఈ దీపావళి కొత్త వెలుగులు నింపుతోందని పేర్కొన్నారు.ఆదివారం గొల్లపల్లి మండల కేంద్రంలో ఏనగందుల శంకరమ్మ నూతన గృహంలో నిర్వహించిన ఖిమన ఇందిరమ్మ ఇళ్లలో దీపావళిఖి వేడుకల్లో కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకరమ్మ నూతన గృహానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు, స్వీట్లు అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. పేద కుటుంబాలకు ఆత్మగౌరవంతో కూడిన నివాసాన్ని కల్పించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని వివరించారు.అనంతరం స్థానిక వైశ్య సంఘ భవనంలో నిర్వహించిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరుగురు దివ్యాంగులకు స్కూటీలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు సొంతంగా ఇళ్ల నిర్మించుకునేందుకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం



అందజేస్తోందన్నారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయానికి లబ్ధిదారులు తమ వంతు నిధులు జోడించుకుని ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో ఇప్పటివరకు 2,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేశామని, మరో 2,000 ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు అందించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రానున్న రోజుల్లో అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారి సొంతింటి కలను నెరవేరుస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దాసరి తిరుపతి గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ముస్కు శాంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాపల్లి గంగన్న, ప్రధాన కార్యదర్శి జెల్ల అనిల్, మాజీ ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, స్థానిక ఉపసర్పంచ్ గురజల బుచ్చిరెడ్డి, సర్పంచులు కాసారపు భవాని అరవింద్ గౌడ్, ఆకుల సుమన్ గౌడ్, కాసం రాజశేఖర్, మ్యాక స్వామి, నక్క ప్రవంతి జమలాకర్,మేడిపల్లి రాంరెడ్డి,నాయకులు కస్తూరి హరికిరణ్, కట్ట లక్ష్మణ్, మహేష్, మల్లేశం, శేఖర్, రమేష్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దళితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా.

ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

ఎస్సీల వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే

మానకొండూర్, ప్రభాతవార్త

రాష్ట్రంలోని దళితుల సమస్యలను పార్టీ స్థాయిలో గుర్తించి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నదే దీనబంధ్ దర్బార్ ప్రధాన ఉద్దేశమని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన దీనబంధు దర్బార్ కార్యక్రమంలో మానకొండూరు శాసనసభ్యులు, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని ఎస్సీ వర్గాల ప్రజల నుండి



వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా దళితుల భూ సమస్యలు, భూముల ఆక్రమణలు, ఎల్‌బీడీక్యాప్ భూములకు సంబంధించిన అంశాలతో పాటు వివిధ సమస్యలపై వినతులు సమర్పించినట్లు సమాచారం.ప్రజలు సమర్పించిన వినతులను పరిశీలించి, సంబంధిత సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ధర్మపురి వార్త

ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం పెగడపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కడారి తిరుపతి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తోందని అన్నారు. జన్మదిన వేడుకలను విజయవంతం చేసిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, పెగడపల్లి సర్పంచ్ ఓరగల అరుణ శ్రీనివాస్, నాయకులు సంధి మల్లారెడ్డి, ఎలగొండ కృష్ణ హరి, ధనియాల సురేష్, తడగొండ రాజు, మేక సుధాకర్ రెడ్డి, నీరటి రాజేందర్, మన్నె గంగరాజు, చాట్ల విజయభాస్కర్, చెట్ల కిషన్, కుంచె రాజేందర్, దీకొండ మహేందర్, తడగొండ తిరుపతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాల పెంపునకు కమ్యూనిటీ సోక్‌పిట్ పనులకు శ్రీకారం

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని మద్దులపల్లి గ్రామంలో వి బి జి రాంజీ పథకంలో భాగంగా బోర్‌వెల్ రీచార్జ్ స్ట్రక్చర్, కమ్యూనిటీ సోక్‌పిట్ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ వెల్మ బలరాం రెడ్డి సోమవారం భూమిపూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు ఈ నిర్మాణాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెంటాల తిరుపతి, పంచాయతీ కార్యదర్శి నదీమ్ హుస్సేన్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజిత, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్సిడీపై మొక్కజొన్న, పెసర విత్తనాల పంపిణీ

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి మండల రైతులకు రాయితీపై మొక్కజొన్న, పెసర విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి రాజకుమార్ తెలిపారు. మొక్కజొన్న విత్తనాలు నాలుగు కిలోల సంచికి రూ.360, పెసర విత్తనాలు నాలుగు కిలోల సంచికి రూ.340 చొప్పున అందజేయనున్నట్లు పేర్కొన్నారు. విత్తనాలు అవసరమైన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకంతో ధర్మపురి మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో సంప్రదించి పొందాలని సూచించారు.

దేవాలయంలో వైభవంగా అనంత దీపోత్సవం

ధర్మపురి, ప్రభాతవార్త:



దీపావళి పర్వదినం చివరి రోజు ధర్మపురి ప్రధాన దేవాలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అభిషేక మండపంలో అనంత దీపోత్సవం భక్తుల సమక్షంలో కన్నుల పండువగా సాగింది. అనంతరం అద్దాల మండపంలో శ్రీ అమ్మవారికి లక్ష్మీ పూజ నిర్వహించి లక్ష్మీ సూక్తం, పురుషసూక్తంతో ప్రత్యేక పూజలు చేశారు. దీపాల కాంతులు, వేద మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్‌తో పాటు వేద పండితులు, అర్చకులు, అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సామాన్య కార్యకర్తకు న్యాయం జరిగేది బిజెపిలో మాత్రమే

నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుంది .. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

చొప్పదండి,ప్రభాతవార్త: కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన చొప్పదండి బిజెపి నాయకులు దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ని, కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ సామాన్య కార్యకర్తలకు మేలు జరిగేది, గుర్తింపు లభించేది కేవలం భారతీయ జనతా పార్టీలో మాత్రమేనని, నిస్వార్థంగా పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత న్యాయం అందించడమే బిజెపి ప్రధాన లక్ష్యం అని, అందుకోసం ప్రతి కార్యకర్త పార్టీలో నిజాయితీగా పనిచేస్తూ ముందుకు సాగాలని బండి సంజయ్ కోరారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ చిల్ల శ్రవణ్ కుమార్, 8వ



వార్డు కౌన్సిలర్ రాజన్నల రాజు, 13వ వార్డు కౌన్సిలర్ జిట్ట మంగ కుమార్, బీజేపీఎం జిల్లా అధ్యక్షులు సంగ నరేష్, మండల కార్యదర్శి కాయిత సాయి పాల్గొన్నారు.

మానవీయ కోణంలో ప్రజా సమస్యల పరిష్కారం

ప్రజావాణి అర్జీల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

జిల్లా అధికారులు ప్రతివారం టూర్ డైరీ సమర్పించాలి

19న ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

ప్రభాతవార్త, కరీంనగర్, ప్రతినిధి : ప్రజల సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించి, వాటికి సత్వర పరిష్కారం చూపడమే ప్రజావాణి ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు. ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీల వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. అర్జీల స్వీకరణ, పరిష్కారం, పెండింగ్ వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు కచ్చితమైన సమాచారం అందించాలని తెలిపారు. ప్రజావాణిలో వస్తున్న ప్రతి అర్జీకి తప్పనిసరిగా రసీదు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులపై సమీ క్ష ప్రజావాణి కార్యక్రమానంతరం పెండింగ్ దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. అత్యధిక దరఖాస్తులు పెండింగ్లో ఉన్న జిల్లా పంచాయతీ, పంచాయతీరాజ్, రిజిస్ట్రేషన్, విద్యుత్ శాఖ ఆర్టీసీ ఇరిగేషన్ తదితర శాఖల అధికారులను దరఖాస్తుల స్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణి దరఖాస్తులపై ఎట్టి పరిస్థితులను నిర్లక్ష్యం వహించరాదని ఆదేశించారు. ప్రతి దరఖాస్తు ను క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించి అర్జీదారుకు సమాచారం తెలియజేయాలని అన్నారు. జిల్లా స్థాయిలో పరిష్కారం చేయలేని అర్జీలు వస్తే దరఖాస్తుదారులకు వివరంగా తెలియజేయాలని పేర్కొన్నారు. సీఎం ప్రజావాణికి సంబంధించిన అన్ని దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ శాఖల వారీగా పెండింగ్ కోర్టు కేసులను పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. 4,880 అర్జీలకు పరిష్కారం2026 మే నుంచి అక్టోబర్ వరకు జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి 5,943 అర్జీలు స్వీకరించగా, వాటిలో 4,880 అర్జీలను పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ కారణాలతో 1,063 అర్జీలు పెండింగ్లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో వెలువడుతున్న ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి ముగిసిన వెంటనే డీపీఆర్వో కార్యాలయం నుంచి మీడియా ప్రతినిధులకు ఫొటోలు సత్వరమే అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి నిర్వహణలో పారదర్శకత, అర్జీల పరిష్కారం, మీడియా సమన్వయానికి ప్రాధాన్యం



ఇస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లా అధికారులు ప్రతివారం టూర్ డైరీ సమర్పించాలి అన్ని శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు ప్రతివారం తమ టు డైరీ జిల్లా రెవెన్యూ అధికారికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాబోయే వారంలో నిర్వహించవలసిన పనులపై అడ్వాన్స్ టూర్ ప్రోగ్రాం డైరీ సిద్ధం చేసుకోవాలని, వారం తర్వాత అధికారుల టూర్ డైరీని సమర్పించాలని తెలిపారు. జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహిస్తామని, క్షేత్రస్థాయి సందర్శనలో అధికారులు ప్రజా అవసరాలను సమస్యలను గుర్తించి జిల్లా యంత్రాంగం నిర్వహించి చర్చించాలని తెలిపారు. అంతిమంగా ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా అధికారుల క్షేత్ర సందర్శన ఉండాలని అన్నారు. 19న ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలి ఈనెల 19న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో నిర్మాణం పూర్తయిన వివో గ్రామపంచాయతీ అంగన్వాడి పాఠశాల తరగతి గదులు వంటి ప్రారంభోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలోనూ పనులు పూర్తయిన వివిధ భవనాల ప్రారంభోత్సవాలు ఉంటాయని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రారంభోత్సవాలకు సిద్ధమవుతున్న అన్ని భవనాల జాబితాను సంబంధిత మండల అధికారులకు అందజేయాలన్యి ఆదేశించారు. మండల స్థాయి అధికారులు, ప్రత్యేక అధికారులు తమ మండలాలు గ్రామాల్లో ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో సందర్శించి పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణికి 92 దరఖాస్తులు సోమవారం ఐ డి ఓ సి లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 92 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు 19, గృహ నిర్మాణ సంస్థకు 16, కరీంనగర్ ఆర్డిఓ కార్యాలయానికి 12 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి డిఆర్ఓ స్వామి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



కొండగట్టు అంజన్న చందనోత్సవ భక్తులకు వరం లాంటిది

కొండగట్టు చందనోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన చొప్పదండి ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త: తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన మల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఈనెల 15 నుండి 20 వరకు శ్రీ స్వామివారి చందనోత్సవ కార్యక్రమం జరగడం భక్తులకు వరం లాంటిదని, ఈ అదృష్టం 60 ఏళ్లకోసారి వస్తుందని అలాంటి అవకాశం భక్తుల సద్వినియోగం చేసుకోవాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు, సోమవారం కొండగట్టు ఆలయంలో శ్రీ స్వామివారిని ఆయన దర్శించుకున్న అనంతరం చందనోత్సవ పోస్టర్, ఆహ్వాన పత్రిక లను ఆలయ అధికారులు, అర్చకులతో కలిపి ఆవిష్కరించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, కోరిన కోరికలు తీర్చే పేదల దేవుడు కొండగట్టు అంజన్న కు 60 ఏళ్లకోసారి జరిపే చందనోత్సవ కార్యక్రమం జరుపుకోవడం మనందరి అదృష్టం అన్నారు, ఈ మహత్ కార్యక్రమంలో శ్రీ స్వామివారి నిజరూప దర్శనం చేసుకునే మహా భాగ్యం కలుగుతుందన్నారు, ఎట్టి అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు రాష్ట్ర నలుమూలల ప్రచారాన్ని చేపట్టాలన్నారు, అంతేకాకుండా, ఉత్సవాలకు సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఎంపీ లకు ఆహ్వాన పత్రికలు అందజేయాలన్నారు, కార్యక్రమంలో ఆలయ యువ అంజన రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తో పాటు పలువురు సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు,



కొండగట్టు అంజన్న ఆలయంలో వైభవంగా సహస్ర దీపాలంకరణ

మల్యాల, ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో దీపావళి వేడుకలను వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా శ్రీ స్వామివారికి పట్టు వస్త్రాలతో విశేషాలంకరణ, ప్రత్యేక అభిషేకాలు, సహస్ర నామార్చన జరిపిన అనంతరం, లక్ష్మి పూజలతో పాటు శాస్త్రోక్తంగా సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ అర్థం మండపం, ఆలయ ఆవరణలో శ్రీరామ,,,, ఓం,,,, ఆకారాలతో దీపాలంకరణ చేశారు, కార్యక్రమంలో ఆలయ ఈ వో అంజన రెడ్డి, ప్రధాన అర్చకులు చిరంజీవి స్వామి, ఉప ప్రధాన అర్చకులు అనిల్ కుమార్, పవన్, ఆలయ పరిశీలకులు లక్ష్మారెడ్డి తోపాటు పలువురు అర్చకులు పాల్గొన్నారు,

దీపావళి సంబరాలు కాదు.. ఇందిరమ్మ ఇళ్ల ఫైనల్ బిల్లులు ఇవ్వండి!

ఆరు నెలలైనా లబ్ధిదారులకు అందని తుది బిల్లులు

అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్న పేదల ఇబ్బందులు పట్టించుకోరా?

ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆగ్రహం

ప్రభాతవార్త, సారంగాపూర్: మండలంలోని లక్ష్మీదేవిపల్లె, బట్టపల్లి, రేచపల్లి గ్రామాల్లో సోమవారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి బాధిత పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇళ్లు నిర్మించుకొని గృహప్రవేశాలు చేసినప్పటికీ ఇప్పటివరకు ఫైనల్ బిల్లులు అందలేదని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. "దీపావళి సంబరాలు కాదు.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఫైనల్ బిల్లులు ఇవ్వండి" అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్లు



మంజూరై, నిర్మాణాలు పూర్తిచేసుకొని గృహప్రవేశాలు చేసి ఆరు నెలలు గడుస్తున్నా ఫైనల్ బిల్లులు ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు.ఒక ఇల్లు నిర్మించుకోవాలంటే కనీసం రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఖర్చవుతుందని, ప్రభుత్వం ఇస్తామని ప్రకటించిన రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని కూడా పూర్తిస్థాయిలో చెల్లించడం లేదని విమర్శించారు. రూ.1.50 లక్షలు పెండింగ్లో పెట్టి దీపావళి సంబరాలు చేసుకోమంటే పేద కుటుంబాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.పేదలు అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్నారని, ఆ అప్పులకు వడ్డీలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీపావళి పండుగకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో దీపాలు వెలిగించుకుంటారని, అయితే ప్రభుత్వం చూపాల్సిన శ్రద్ధ పేదల ఇళ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లుల చెల్లింపుపై ఉండాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వం ఇస్తుందా? రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందా? నిధులు ఎక్కడి నుంచి వస్తాయన్నది లబ్ధిదారులకు అనవసరమని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పూర్తి మొత్తాన్ని చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఆరు నెలలుగా ఫైనల్ బిల్లుల కోసం ఎదురుచూస్తున్న పేదల బాధలను ప్రభుత్వం అర్థం చేసుకొని వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని తాటిపర్తి జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో నాయకులు తెలు రాజు,సత్య రావ్,ఆకుల రమేష్, రాజిరెడ్డి, ఆనంద్ రెడ్డి, ప్రసాద్ గౌడ్, వోడ్నాల జగన్,బేర మహేష్,నర్సింహా రెడ్డి, సుంకం రమేష్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

..మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 57వ, జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. ముందుగా మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ద్యావ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2006లో ఒక సామాన్యుడిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన రేవంత్ రెడ్డి, తన పట్టుదల, ప్రజా పోరాటాలతో అత్యంత ప్రతిష్టాత్మకమైన ముఖ్యమంత్రి స్థాయికి ఎదగడం భారత రాజకీయ చరిత్రలోనే ఒక గొప్ప మైలురాయి అని అభివర్ణించారు.రేవంత్ రెడ్డి కేవలం ఒక వర్గానికి పరిమితమైన నాయకుడు కాదని.. యాదవులు, గౌడ, ముదిరాజ్ ఇలా అన్ని వర్గాల ప్రజలను, పీడిత సామాజిక వర్గాలను కలుపుకొనిపోయే నిజమైన ప్రజా నాయకుడని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుతో పాటు బీసీల రిజర్వేషన్ల వంటి కీలక విషయాల్లో ఆయన చూపిన పట్టుదల, దీక్ష అమోఘమని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత ప్రగతి పథంలో దూసుకుపోవాలని, ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు.ఈ వేడుకల్లో ఏ ఎం సి చైర్మన్ రేవెల్లి రాజలింగం,



వైస్ చైర్మన్ రేమిడి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రవీంద్ర చారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, సర్పంచులు బుర్ర శ్రీధర్ గౌడ్, మీసా సత్యనారాయణ, కొత్త రామ్ రెడ్డి, రామడుగు హరీష్ ,నాయకులు నాగిశెట్టి రాజయ్య, మందల బక్కరెడ్డి, మాడ తిరుపతిరెడ్డి, బోళ్ల మురళి, బోట్ల కిషన్, గొల్లెన కొమురయ్య, ముక్కెర సతీష్, గుడాల మహేందర్, కొమురయ్య యాదవ్, శ్రీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదం లో తండ్రి కూతురు మృతి

భార్య, కుమారుడి పరిస్థితి విషమం

చిగురుమామిడి, ప్రభాత వార్త

:చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన తండ్రీ, కూతురు హుస్నాబాద్ ప్రధాన రహదారిపై పందిళ్ల శివారులో సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన పలువురిని కంటతడి పెట్టించింది. స్థానికులు తెలిపిన వివరాల్లోకి వెళితే కొండాపూర్ గ్రామానికి చెందిన పైడిపల్లి శ్రీకాంత్ (33), ఆయన కుమార్తె మహాన్వి (9), భార్య, కుమారుడి తో కలిసి కారులో హైదరాబాద్ నుండి కొండాపూర్ కు వస్తున్న క్రమంలో పందిళ్ల గ్రామ సమీపం చేరుకోగానే వేగంగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్, కారును ఢీకొనడంతో తండ్రీ కూతురు అక్కడికక్కడే మరణించినట్లు, భార్య, కొడుకు తీవ్రంగా గాయపడగా అస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఒకే కుటుంబం లో ఇద్దరు మరణించిన ఘటన పై



మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పండుగ వేళ కుటుంబంతో సంతోషంగా గడపాల్సిన సమయంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం తీరని విషాదమని, వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మృతుడి భార్య స్వాతికి మెరుగైన వైద్యం అందించాలని, ఆమె త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షి ంచారు. కొడుకు శ్రీహాన్ క్షేమంగా ఉండాలని కోరుకున్నారు.

ఉస్మానియా యూనివర్సిటీలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఎన్ఎస్యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట దుర్గరాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో మెట్ పల్లి పట్టణానికి చెందిన ఎన్ఎస్యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట దుర్గరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా కోట దుర్గరాజ్ మాట్లాడుతూ.. గతంలో కేసీఆర్ కుటుంబ పాలనను గద్దె దించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని, అదేవిధంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం కేంద్రంలోని ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రజావ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



నేతృత్వంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయానికి విద్యార్థులు, యువజన నాయకులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ వలిగొండ నరసింహ, గుండు గోపి, ఎర్ర స్వామి, ఎన్ఎస్యూఐ నాయకులు శ్రీధర్ యాదవ్, రత్నశేఖర్ రెడ్డి, కొల్లూరి సాయికుమార్, వంగూరి శివయాదవ్, రామకృష్ణ, సురేందర్, నల్లబెల్లి తరుణ్, సాయికుమార్, నవీన్, నిఖిల్, బన్నీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

భర్త వేధింపులు తట్టుకోలేక భార్య ఆత్మహత్య. నిందితుడు పరారీ

కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి వెల్లడి

కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:

కరీంనగర్ రూరల్ మండలం ఇరికుల్ల గ్రామంలో భర్త వేధింపులు తట్టుకోలేక భార్య ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన చోటుచేసుకుంది.కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లాకు చెందిన ఇమ్మడి ముత్తయ్య కుమార్తె శ్రావంతి (35)కి సుమారు 11 సంవత్సరాల క్రితం ఇరికుల్ల గ్రామానికి చెందిన కొత్తూరి సంపత్ (42)తో వివాహం జరిగింది. వివాహ సమయంలో సంపత్‌కు రెండు వాహనాలతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి రూ.8 లక్షల నగదు ఇచ్చారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.గత ఆరు నెలలుగా తన తండ్రి వద్ద ఉన్న ప్లాటును విక్రయించి డబ్బులు తీసుకురావాలని సంపత్ భార్య శ్రావంతిని వేధిస్తూ, తరచూ గొడవపడుతూ శారీరకంగా హింసించేవాడని తెలిపారు. ఈ విషయాన్ని శ్రావంతి తన తండ్రికి తెలియజేయగా, ఆయన ఇరికుల్ల గ్రామానికి వచ్చి పెద్దమనుషుల సమక్షంలో సంపత్‌కు నచ్చజెప్పి కాపురం సజావుగా సాగించాలని సూచించారు. అయినప్పటికీ భర్త వేధింపులు కొనసాగాయి.ఈ క్రమంలో భర్త వేధింపులు తట్టుకోలేక సోమవారం తెల్లవారుజామున 5:30 గంటల నుంచి ఉదయం 8 గంటల మధ్య ఇంట్లోనే చీరతో ఉరివేసుకుని



శ్రావంతి ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న మృతురాలి తండ్రి ఇమ్మడి ముత్తయ్య ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని తన కుమార్తె మృతదేహాన్ని పరిశీలించారు. తన కుమార్తె మరణానికి భర్త వేధింపులే కారణమని కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అందుకున్న వెంటనే ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అక్కడే ఫిర్యాదు స్వీకరించి ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం శవ పంచనామా నిర్వహించి, మృతికి గల ఖచ్చితమైన కారణాలు నిర్ధారించేందుకు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం మృతురాలి తండ్రి ఇమ్మడి ముత్తయ్యకు అప్పగించారు.ప్రస్తుతం నిందితుడు కొత్తూరి సంపత్ పరారీలో ఉన్నాడని, అతని ఆచూకీ కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయని ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. నిందితుడిని త్వరలో పట్టుకుని, దర్యాప్తులో వెల్లడయ్యే ఆధారాల మేరకు చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మనితేజ ఎంపిక.

.మానకొండూర్, ప్రభాతవార్త



: మానకొండూరు మండలంలోని పోచంపల్లి మోడల్ స్కూల్ విద్యార్థి మని తేజ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ తెలిపారు. కరీంనగర్ కేంద్రంలోని డాక్టర్. బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో మని తేజ సబ్ జూనియర్ బాలురు విభాగం కబడ్డీ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడలో రాణిస్తున్న మని తేజను ప్రిన్సిపాల్ పద్మశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. సుమన్, ఫిజికల్ డైరెక్టర్ విష్ణువర్ధన్, ఉపాధ్యాయులు అభినందించారు.

బాధితులను రక్షించ బోయిన

రేకొండ సర్పంచ్ పై పిచ్చి కుక్క దాడి

చిగురుమామిడి, ప్రభాత వార్త



చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో ఒకేరోజు ఏడుగురిపై పిచ్చికుక్క దాడి చేసి కరిచిన సంఘటనతో గ్రామం లో భయంకర వాతావరణం చోటు చేసుకుంది. దీంతో గ్రామం లో కొన్ని గంటల పాటు నిశ్శబ్దం సంతరించుకొన్నది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం గ్రామం లో పిచ్చికుక్క పలువురిని కరుచు కుంటూ వెళ్తున్న క్రమం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ అల్లెపు సంపత్ పిచ్చి కుక్కను వారించే ప్రయత్నం లో పిచ్చి కుక్క చేసిన దాడిలో గ్రామానికి చెందిన అరుగురితో బాటు సర్పంచ్ సైతం తీవ్రంగా గాపడినట్లు వారు తెలిపారు. చికిత్స నిమిత్తం అస్పత్రికి పంపించినట్లు తెలిసింది. గ్రామం లో కుక్కలు, కోతులతో నిత్యం నరకాన్ని చూస్తున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామ సర్పంచ్ కే రక్షణ లేకుండా ఉంటే ఇక గ్రామ ప్రజలకు రక్షణ ఎవరు కల్పిస్తారని ప్రశ్నిస్తున్నారు.

ప్రజావాణికి రెండు వినతులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం సోమవారం ఇబ్రహీంపట్నం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి రెండు వినతులు స్వీకరించారు. వాటిలో నీటిపారుదల శాఖకు సంబంధించి ఒకటి, వీబీజీ రామ్‌జీ శాఖకు సంబంధించి మరొక వినతి అందినట్లు అధికారులు తెలిపారు. స్వీకరించిన వినతులను సంబంధిత శాఖల అధికారులకు పంపించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ సీహెచ్. గణేష్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయిలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తోటలకు వెళ్లే దారి పునరుద్ధరించాలని ప్రజావాణిలో వినతి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



ఇబ్రాహీంపట్నం మండల కేంద్రంలోని మన్నెగూడెం లింగారెడ్డి తోట నుంచి బంటు గంగారాం తోట వరకు వి.బి.జి. రామ్‌జీ పథకం కింద ఉపాధి హామీ కూలీలతో రహదారికి ఇరువైపులా కందకాలు తవ్వించిన నేపథ్యంలో అటువైపు తోటలకు వెళ్లే దారి బాగయిందని కానీ ఇటీవల సమస్యగా మారిందని రైతులు ప్రజావాణిలో అధికారులకు వినతి సమర్పించారు. ఇటీవల బొల్లం నరసయ్యకు సంబంధించిన భూమి వద్ద తీసిన కందకాన్ని పూడ్చడంతో అక్కడి దారిలో వర్షపు నీరు నిలవడంతో తోటలకు వెళ్లే రైతులకు, వ్యవసాయ పనులకు వెళ్లే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. గతంలో ఉపయోగంలో ఉన్న దారిని పునరుద్ధరించి, వర్షపు నీరు వెళ్లేందుకు తగిన ఏర్పాట్లు చేసి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. ప్రజావాణిలో సమర్పించిన వినతిపై అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకొని దారిని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోనమ్మ రాజేందర్, గజ్జ రంజిత్, మహేష్, చిన్నయ్య, భూమ గంగారం తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

లబ్ధిదారుల ఇళ్ల వద్ద దీపావళి వేడుకల్లో మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:

ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేసి, వారి జీవితాల్లో భరోసా, భద్రత, ఆత్మగౌరవం నింపడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. అర్హులైన పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం ఒక్కొక్కరికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తూ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ధర్మపురి పట్టణంలో నిర్వహించిన ఖిమా ఇందిరమ్మ ఇల్లు – దీపావళి' వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఇల్లు అనేది కేవలం నివాసం మాత్రమే కాదని, ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. పండుగల వేళ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాల మధ్యకు వెళ్లి వారితో కలిసి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల



ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ధర్మపురి పట్టణంలో ఇప్పటివరకు 157 ఇందిరమ్మ ఇళ్లకు ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షల చొప్పున మొత్తంరూ.7.85కోట్ల నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు.అనంతరం పట్టణంలోని మొదటి వార్డులో బత్తిని రజిత-రమేష్, నాయిని అనూష-శ్రీనివాస్ కుటుంబాల ఇళ్ల వద్ద మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ఆదివారం రాత్రి స్థానిక ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు వెలిగించి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా దీపావళి వేడుకలు

వ్యాపార సముదాయాల్లో లక్షీ మ్మదేవి పూజలు

కోసనపల్లె కాలభైరవ స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు

గొల్లపల్లి, నవంబర్ 9 (ప్రభాతవార్త):

మండల వ్యాప్తంగా దీపావళి పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి బాణసంచా పేల్చుతూ ఆనందోత్సాహాల మధ్య పండుగ సంబరాలు నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఇళ్లను విద్యుత్ దీపాలు, ప్రమిదలతో అలంకరించి దీపావళి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.దీపావళి పండుగను పురస్కరించుకుని వ్యాపార, ఉద్యోగ నిమిత్తం వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న మండలవాసులు స్వగ్రామాలకు చేరుకుని కుటుంబ సభ్యులతో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. వ్యాపార సముదాయాల్లో వ్యాపారులు లక్షీ మ్మదేవి పూజలు నిర్వహించి, తమ వ్యాపారాలు మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించారు.మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం, సోమవారం రాత్రి కేదారేశ్వర వ్రతాన్ని



భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులు కొబ్బరికాయలు కొట్టి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, వ్యాపారాలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఇదిలా ఉండగా, మండలంలోని కోసనపల్లె గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో సోమవారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం హుజురాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నాయకులు భారీ కేక్ కట్ చేసి, ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం పలువురికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు పుల్ల రాధ, పట్టణ అధ్యక్షులు కొల్లూరు కిరణ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గాంధీనగర్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు....పట్టణంలోని గాంధీనగర్ ఎక్లేషియా మినిస్ట్రీస్ గాస్పల్ చర్చిలో 29వ వార్డు కౌన్సిలర్ బొరగాల మొగిలి ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు జరిగాయి. పాస్టర్ దేవిడ్ రాజు ప్రత్యేక ప్రార్థనలు జరిపించగా, నాయకులు కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథిగా హాజరైన కాజీపేట శ్రీనివాస్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొల్లు బాబు, చేనేత సెల్ జిల్లా అధ్యక్షులు బండారి సదానందం, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చల్లూరి రాహుల్, 9వ వార్డు కౌన్సిలర్ ఇల్లందుల సమ్మయ్య, సామాజికవేత్త వేల్పుల రత్నం, చర్చి నిర్వాహకులు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లా బీజేపీ మెడికల్ సెల్ కోకన్వీనర్‌గా డాక్టర్ వెంకట్ రెడ్డి నియామకం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీజేపీ మెడికల్ సెల్ కోకన్వీనర్‌గా మెట్‌పల్లి పట్టణానికి చెందిన అన్నమయ్య ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఎం. వెంకట్ రెడ్డి నియమితులయ్యారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ఆదేశాల మేరకు, రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఈ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా సోమవారం జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు డాక్టర్ వెంకట్ రెడ్డికి నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, వైద్య రంగానికి సంబంధించిన ప్రజా సమస్యల పరిష్కారానికి మెడికల్ సెల్ ద్వారా కృషి చేయాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై. అనూప్ రావు, మెడికల్ సెల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ గంగాసాగర్, బీజేపీ సీనియర్ నాయకులు ధర్మపురి వేణు, లింగేశ్వర్, కిషోర్ రెడ్డి, బొడ్ల ఆనంద్, బోత్కూరి రాజారెడ్డితో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొని డాక్టర్ వెంకట్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

వావిలాల, బిజిగిరి షరీఫ్ సబ్‌స్టేషన్లలో అదనపు 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా లక్ష్ యం

..జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

టీజీఎన్‌పీడీసీఎల్ కరీంనగర్ ఆపరేషన్ సర్కిల్ పరిధిలో విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ, జమ్మికుంట ఆపరేషన్ సబ్ డివిజన్ పరిధిలోని వావిలాల, బిజిగిరి షరీఫ్ 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో అదనంగా ఏర్పాటు చేసిన 5 ఎంవీఏ సామర్థం గల పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను సోమవారం ఎస్ఈ ఆపరేషన్,కరీంనగర్ ఎ. విజయేందర్ రెడ్డి విజయవంతంగా ఛార్జింగ్ చేసి విద్యుత్ సరఫరాకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతో సబ్‌స్టేషన్ల విద్యుత్ సరఫరా సామర్థం పెరగడంతో పాటు, ప్రస్తుతం ఉన్న పవర్ ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ భారం తగ్గుతుందన్నారు. తద్వారా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొంటూ, ఓవర్‌లోడ్ సమస్యలను నివారించడానికి, పరిసర గ్రామాల



వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన, నమ్మకమైన విద్యుత్ సరఫరా అందించడానికి వీలవుతుందని చెప్పారు.వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యంగా, పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, పంపిణీ వ్యవస్థ ఆధునీకరణకు టీజీఎన్‌పీడీసీఎల్ నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఈ ఆపరేషన్, హుజూరాబాద్ ఎస్. లక్ష్మారెడ్డి, డీఈ కన్‌స్ట్రక్షన్ చంద్ర మోళి, ఏడీఈ జమ్మికుంట, ఏఈ తనుగులతో పాటు ఇతర విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంటలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.అనంతరం సుంకరి రమేష్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. ఆరు గ్యారంటీల అమలుతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు సంక్షేమ పథకాలు, సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షి ంచారు. ఇదే సందర్భంగా జమ్మికుంట పట్టణ, మండల ప్రజలకు, మీడియా మిత్రులకు ఆయన దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరమనేని పరశురామారావు,



దుబ్బ మల్లన్న ఆలయ చైర్మన్ ముద్దమల్ల రవి, జిల్లా ఉపాధ్యక్షులు మొలుగూరి సదయ్య, జిల్లా కార్యదర్శులు పొన్నగంటి రవీందర్, దొడ్డి శ్రీకాంత్, సీనియర్ నాయకులు పొన్నగంటి మల్లయ్య, దేశిని కోటి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక, శివకుమార్ గౌడ్, తోట స్వప్న, కౌన్సిలర్లు శ్రీపతి నరేష్, ఒగ్గు రమేష్, కుతాడి తిరుపతి, చంద రాజు, పొన్నగంటి విష్ణు, ఎగిత అశోక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దొగ్గల భాస్కర్, టౌన్ అధ్యక్షులు పాతకాల, యాదవ సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ సలీం, పొన్నగంటి మధు, పంజాల అజయ్, చిన్నింటి నాగేంద్ర, గుర్రం ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, పాతకాల ప్రవీణ్, పిడుగు భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

కరీంనగర్ రూరల్‌లో చెట్ల పొదల్లో వ్యక్తి మృతదేహం గుర్తింపు.. ఆత్మహత్యగా అనుమానం

ఏ. నిరంజన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ తెలిపిన వివరాల ప్రకారం.

కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త



.కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసీఆర్ బిల్డింగ్ సమీపంలో చెట్ల పొదల్లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కలకలం రేపింది. స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.మృతదేహం వద్ద లభించిన వీటీలోని సెల్‌ఫోన్ నంబర్ ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న మృతుడి కుమారుడు సాయికృష్ణ మృతదేహాన్ని తన తండ్రిగా గుర్తించాడు. మృతుడు అనంతుల సత్యనారాయణ (46) వడ్రంగి వృత్తి చేసేవాడని, గతంలో సరస్వతి నగర్, తీగలగుట్టపల్లిలో నివాసం ఉండగా ప్రస్తుతం కరీంనగర్‌లోని గణేష్ నగర్‌లో ఉంటున్నట్లు పోలీసులు గుర్తించారు.మృతుడికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ కలహాల కారణంగా సుమారు 15 సంవత్సరాలుగా భార్యకు దూరంగా ఉంటున్నట్లు తెలిసింది. మరో మహిళతో సహజీవనం చేస్తున్న ఆయనకు ఆరు నెలల క్రితం జరిగిన ప్రమాదంలో కాలు విరిగింది. దీంతో పని చేసుకోలేని పరిస్థితి ఏర్పడటంతో పాటు సహజీవనం చేస్తున్న మహిళ కూడా దూరమైందని సమాచారం.ఈ పరిస్థితుల్లో ఒంటరిగా జీవిస్తూ, కుటుంబ సభ్యులకు దూరమై, జీవితం పట్ల విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కేసీఆర్ బిల్డింగ్ సమీపంలోని చెట్ల పొదల్లో గడ్డి మందు తాగి మృతి చెందినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి, సాక్షులను విచారించారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి, మృతికి గల ఖచ్చితమైన కారణాలు తెలుసుకునేందుకు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడులు.

రెండు ట్రాక్టర్లు స్వాధీనం.. నలుగురిపై కేసు నమోదు!

కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త

కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు చర్యలు చేపట్టారు. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో దుర్షేడ్ గ్రామం వద్ద ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు తనిఖీ చేయగా, ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించారు.విచారణలో ట్రాక్టర్ యజమాని ఇలియాస్, డ్రైవర్ కాలువల కృష్ణగా గుర్తించారు. గొల్లపల్లి మానేరు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తీసుకొచ్చి కరీంనగర్‌లో అధిక ధరకు విక్రయించేందుకు తరలిస్తున్నట్లు వెల్లడైంది.అదే సమయంలో బొమ్మకల్ లారీ అసోసియేషన్ వద్ద మరో ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులు తనిఖీ చేయగా, దాని యజమాని



కొల్లూరి రఘు, డ్రైవర్ నిశాంత్‌గా గుర్తించారు. వీరు కూడా గొల్లపల్లి మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు విచారణలో తేలింది.దీంతో పోలీసులు రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. పంచనామా నిర్వహించిన అనంతరం నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తవ్వడం, రవాణా చేయడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ పోలీసులు హెచ్చరించారు.

మంత్రులకు,ఎమ్మెల్యేకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బీసీ నేత

కరీంనగర్, ప్రభాతవార్త

:దీపావళి పండుగను పురస్కరించుకొని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్,రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ శాసనసభ సభ్యులు , మాజీ మంత్రి గంగుల కమలాకర్ లను బీసీ సంక్షేమ సంఘం నాయకుడు దొగ్గలి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారితో మాట్లాడుతూ 2027వ సంవత్సరంలో మహాత్మ జ్యోతిబాపూలే మైదానంలో జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే ఆది దంపతుల విగ్రహాలు నెలకొల్పాలని గత మూడు సంవత్సరాల నుండి తమరికి వినతిపత్రం ఇచ్చినా కూడా చెత్త కుప్పకే పరిమితమయ్యాయి కానీ దానిని మంత్రులు స్థానిక ఎమ్మెల్యే కూడా మాకెందుకులే అని వదిలి వేసుకుంటూ వస్తున్నారని ఇప్పుడైనా మంత్రులు



స్థానిక ఎమ్మెల్యే స్పందించి వారి జయంతి వర్ధంతిలకు జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే ఆది దంపతుల విగ్రహాలు నెలకొల్పలని దొగ్గలి శ్రీధర్ కోరారు.దానికి మంత్రులు స్థానిక ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలు నెలకొల్పి ఘనంగా వేడుకలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

గ్రామాల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తా

యువత మహిళల అభ్యున్నతికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తా

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. వి. నరేందర్ రెడ్డి

కొత్తపల్లి ప్రభాతవార్త

కరీంనగర్ రూరల్ మండల గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు సోమవారం స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ డా. వి. నరేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల స్వయం ఉపాధి తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా భాగస్వామినవుతానని స్పష్టం చేశారు.యువతకు ఉపాధి – మహిళలకు స్వయం ఉపాధిగ్రామీణ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేక ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తానని, వారికి నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం ఉపాధి కార్యక్రమాలను ప్రోత్సహిస్తానని, విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ గ్రామీణ విద్యా ప్రమాణాల పెంపునకు సహకరిస్తానని తెలిపారు.మౌలిక వసతులు – ఆరోగ్యం – పరిశుభ్రతకు ప్రాధాన్యప్రతి గ్రామంలో స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన ఆరోగ్య భద్రత, పారిశుద్ధం, పచ్చదనం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. గ్రామాలకు ప్రభుత్వ పరంగా అధిక నిధులు మంజూరయ్యేలా తన వంతు కృషి చేస్తానని, గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు సమాన ప్రాధాన్యత కల్పిస్తూ సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు.ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన సలహాలు, సూచనలతో పాటు అవసరమైన సందర్భాల్లో ఆర్థిక సహకారం కూడా అందిస్తానని భరోసా ఇచ్చారు. ప్రజా ప్రభుత్వ కార్యక్రమాలకు విస్తృత ప్రచారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్య శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని వారు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అవగాహన కల్పించడంతో పాటు, ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతానికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ వారు విద్యారంగంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో నిరంతరం చురుకుగా పాల్గొంటూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండటం అభినందనీయమని అన్నారు. ఆయన అనుభవం, సలహాలు, సూచనలు, సహకారంతో తమ గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చిన వారిని సర్పంచులు ఘనంగా సన్మానించగా విచ్చేసిన సర్పంచులను నరేందర్ రెడ్డి శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో దుబ్బపల్లి గ్రామ సర్పంచ్ఎం. ప్రశాంత్ రెడ్డి , ఫకీర్ పేట సర్పంచ్ లక్ష్మణ్ , జూబ్లీ నగర్ సర్పంచ్ ఎస్. కమలాకర్, ఎలబోతారం సర్పంచ్ది. రాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజి. తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ల్ ఇండియా రేడియోలో నందగిరి ఒగ్గుకథ కళాకారుల ప్రతిభ

నీలమ్మ గర్జన ఒగ్గుకథ ప్రదర్శ

పెగడపల్లి మండలం నందగిరి గ్రామానికి చెందిన శ్రీ మల్లికార్జున ఒగ్గు కళాకారుల ఒగ్గుకథ కళాబృందం ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఆల్ ఇండియా రేడియో కేంద్రంలో నీలమ్మ గర్జన ఒగ్గుకథను చెప్పారు. సింగారపు ఓదయ్య బృందం ఆధ్వర్యంలో కళాకారులు తమదైన శైలిలో ఒగ్గుకథను ప్రదర్శించి శ్రోతలను ఆకట్టుకున్నారు.తెలంగాణకు చెందిన జానపద కళల్లో ప్రత్యేకమైన ఒగ్గుకథకు ఆల్ ఇండియా రేడియో వేదికగా ప్రదర్శన ఇచ్చే అవకాశం లభించడం పట్ల కళాకారులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తరతరాలుగా కొనసాగుతున్న ఒగ్గుకథ కళను



భావితరాలకు అందించేందుకు ఇలాంటి ప్రదర్శనలు దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయకులుగా సింగారపు రాజ్‌కుమార్, జక్కుల రాములు, డోలు కళాకారుడిగా సింగారపు భూములు, తాళం కళాకారుడిగా బల్కం సూర్య వ్యవహరించారు. నందగిరి గ్రామ కళాకారులు ఆల్ ఇండియా రేడియోలో ప్రదర్శన ఇవ్వడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

కొలువుదీరిన కొత్త పాలకవర్గం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త

: మండలంలోని కొలనూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గం సోమవారం కొలువుదీరారు. కొలనూర్ సింగిల్ విండో చైర్మన్‌గా బొమ్మెన భాస్కర్‌రావులతో పాటు 12మంది డైరెక్టర్లు బాధ్యతలు చేపట్టారు. ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు వారిని శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఇక్కడ సీఈవో రాజేశం సిబ్బంది ఉన్నారు.

మెట్ పల్లి లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 57వ జన్మదిన వేడుకలను ఆదివారం టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కాంగ్రెస్ నాయకులు కలిసి కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమవుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత మేలు చేకూర్చాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఖుతుబోదీన్ పాషా, టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బైండ్ల శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి ఎండీ జాఫర్, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి, పాత దాంరాజ్‌పల్లి ఉపసర్పంచ్ ఇప్పపల్లి గణేష్, కల్లెడ గంగాధర్, మొగిలి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. చీ

జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పర్శరాములు



చందుర్తి: ప్రభాతవార్త

జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మ్యాకల పర్శరాములు సోమవారం ఎన్నికయ్యారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు. రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా పర్శరాములు నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పర్శరాములు మాట్లాడుతూ తనను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించేందుకు కృషి చేసిన ఆర్, కృష్ణయ్య.జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ కు మ్యాకల పర్శరాములు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహించి బీసీ వర్గాల సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, బీసీలను మరింత చైతన్యవంతులను చేస్తామని పర్శరాములు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి మనోజ్ గౌడ్, కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్, ఉద్యోగుల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఈర్ల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో మెగా యూత్ ఆదర్శం

జిల్లాస్థాయి అవార్డుకు ఎంపిక హర్షం వ్యక్తం చేసిన యూత్ సభ్యులు

:ప్రకృతిని ప్రేమించడం తోపాటు పర్యావరణాన్ని పరిరక్షి ద్వామనే నినాదంతో భావితరాల భవిష్యత్తుకై అడుగులు వేస్తూ, పర్యావరణ హిత గణేష్ ఉత్సవాల నిర్వహణలో కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన ఖిఖిమెగా యూత్‌ఖిఖి ఆదర్శంగా నిలిచింది.గత 15 ఏళ్లుగా నిజామాబాద్ గ్రామంలో మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠిస్తూ, పర్యావరణంపై విశేష అవగాహన కల్పిస్తున్నందుకు మెగా యూత్ కమిటీ రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి పర్యావరణ పరిరక్షణ అవార్డు – 2026 కు ఎంపికైంది.ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర స్వర్ణ నంది అవార్డు గ్రహీత , నేషనల్ యూత్ ఐకాన్ ప్రకృతి పర్యావరణ ప్రేమికుడు డాక్టర్ ప్రకృతి ప్రకాష్ సౌజన్యంతోఅవార్డును మెగా యూత్ ప్రతినిధులు వారం రోజుల్లో జిల్లా ప్రముఖుల చేత .గత పదిహేనేళ్లుగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు దూరంగా ఉంటూ, గ్రామంలోని ప్రజలందరినీ భాగస్వాములను చేస్తూ మరిన్ని చైతన్య కార్యక్రమాలు చేపడతామన్నారు. గ్రామానికి మంచి పేరు తెచ్చిన మెగా యూత్ సభ్యులను గ్రామ ప్రజలు, నాయకులు అభినందించారు.